# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః

తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY



www.udyamakeratam.com

ఉద్యమ కెరటం

రిపోర్టర్లు కావలెను

ఉద్యమ కెరటం దిన పత్రిక లో పని చేయుటకు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ, మండల రిపోర్టర్లు కావలెను.

మీ ప్రాంతాలకు సంబంధించిన రాజకీయాలు, సామాజిక, ఇతర అంశాల పై
లోతైన విశ్లేషణలు, రాయగల సామర్థ్యం కలిగి ఉండాలి.
ఆసక్తి గలవారు ఈ క్రింది నెంబర్, ఈ-మెల్ కు తమ బయోడేటాను పంపగలరు.

సెల్: 9030717172

E-mail: udyamakeratamtelugudaily@gmail.com



03.12.2024
మంగళవారం Tuesday

సంపుటి (Volume): 1
సంచిక (Issue) : 222

పేజీలు : 10
Pages : 10

వెల: 5
RNI: TELTEL12329

Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy




# తెలంగాణ సమాజమే మా కుటుంబం

## పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా?

- ప్రభుత్వంపై విషప్రచారాన్ని తిప్పికొట్టండి
- మా తలరాతలు మార్చిన ప్రజాప్రభుత్వం
- మీరే ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి!
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- అంబులెన్సులు ప్రారంభించిన సీఎం
- సంక్షేమానికి కేరాఫ్ ఇందిరమ్మ పాలన
- దిగ్విజయంగా గృహజ్యోతి పథకం
- ప్రజాప్రభుత్వం సంకల్పం సత్ఫలితాలిస్తోంది
- గృహజ్యోతి పథకంపై సీఎం రేవంత్ ట్వీట్

**హైదరాబాద్, డిసెంబర్ 2 :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలే అవుతోందని, ఈ పది నెలల్లోనే అద్భుతాలు జరుగుతాయా? అయినా ఈ కాలంలో మనం చేయాల్సింది చేశామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై జరుగుతోన్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మీరు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మీదే అన్నారు. ఈ ప్రభుత్వం కష్టం మీద వచ్చిందని చెప్పడం లేదని, కానీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయించడం ద్వారా మా తలరాతను మార్చి పెద్ద బాధ్యతలు ఇచ్చారని, కాబట్టి విషప్రచారాన్ని కూడా తిప్పికొట్టే బాధ్యత మీదే అన్నారు. నల్లచట్టాలు తెచ్చిన మోదీ, వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్ ఇప్పుడు

మిగతా 2 లో



# సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

- తెలంగాణ పల్లే తనం ఉట్టిపడేలా రూపకల్పన
- హైదరాబాద్ నగర శివార్లలలో సిద్ధమౌతోన్న విగ్రహం
- అత్యంత గోప్యంగా డిజైన్ తయారు

**హైదరాబాద్, డిసెంబర్ 2 :** తెలంగాణ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిష్టించబోతున్న తెలంగాణ తల్లి విగ్రహం హైదరాబాద్ నగర శివార్లలలో రేడి అవుతోంది. దీన్ని అత్యంత

మిగతా 2 లో

# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని..

- వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్య
- పూసూర్ రిసార్ట్ లో ఘటన
- ఎస్సై ఆత్మహత్యపై అనేక అనుమానాలు

02



"తెలంగాణ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంచలన ఘటనలు చోటు చేసుకున్నాయి. వాజేడు ఎస్సై ఆత్మహత్యకు పాల్పడగా.. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుల్ దారుణ హత్యకు గురయ్యారు. ఈ రెండు సంఘటనలతో పోలీస్ డిపార్ట్‌మెంట్ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ములుగు జిల్లాలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్ ఆదివారం ఉదయం జరగ్గా.. రాత్రికి ఎస్సై రుద్రారపు హరీష్ తన సర్వీస్ రివాల్వర్‌తో సూసైడ్ చేసుకున్నారు. ఎస్సై ఆత్మహత్య వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి."

# మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య..

02

- కారుతో ఢీకొట్టి గొంతుకోసి హతమార్చిన తమ్ముడు
- రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఘటన
- నెలరోజుల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్న నాగమణి





# రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

- ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ సమావేశం
- నేటి నుంచి యథావిధిగా పార్లమెంటు సమావేశాలు

**న్యూఢిల్లీ, నవంబర్ 2 :** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ విపక్షాల ఆందోళనలతో ఉభయ సభల కార్యకలాపాలకు అంతరాయం కలుగుతోంది. పలు అంశాలపై చర్చ జరపాలన్న విషయంపై కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. ముఖ్యంగా రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తైన నేపథ్యంలో ఈ నెల 13, 14వ తేదీల్లో లోక్‌సభలో, 16, 17వ

మిగతా 2 లో

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

## పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

- ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ



# 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం





- ఉద్యోగుల శిక్షణకు స్వదేశీ ఫ్రేమ్‌వర్క్
- వికాస్, గర్వ, కర్తవ్య, ఐక్యత అనే నాలుగు సందేశాలతో రూపకల్పన
- హెచ్ఆర్ సభ్యుడు ఆర్ బాలసుబ్రహ్మణ్యం వెల్లడి

03



# మహిళలు ఏమైనా కుందేళ్లా?

- పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదు
- మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి ఆగ్రహం

..వివరాలు 2లో..

# మాట మార్చడంలో రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు ఒకలా రేవంత్
- రెండు నాల్కల ఆణిముత్యాల విడుదల
- రైతుబంధు ఇస్తామని ఎగ్గొట్టాడు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 2 :** పూటకో మాట మాట్లాడడం.. మాట మార్చడంలో సీఎం రేవంత్ రెడ్డి పీహెచ్‌డీ పూర్తి చేశారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సెటైర్లు వేశారు. రేవంత్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా

మిగతా 3 లో



# నన్ను కాల్చి చంపినా పేదల పక్షానే ఉంటా : ఆర్ఎస్

**హైదరాబాద్, నవంబర్ 2 :** సీఎం రేవంత్ రెడ్డి.. మీరు నా మీద ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, కాల్చి చంపినా నేను నోరు లేని ఈ పేద బిడ్డల పక్షపాతిగానే ఉంటానని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ గురుకుల బాట చేపట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై రేవంత్ సర్కార్ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్పీ తీవ్రంగా

మిగతా 3 లో





# సుప్రీం కోర్టులో అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, నవంబర్ 2 :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. కోర్టు నంబర్ 11, 12 మధ్య ఉన్న వెయిటింగ్ ఏరియాలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం దట్టమైన పొగ వ్యాపించింది.

మిగతా 2 లో

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణ రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని..

**ములుగు, నవంబర్ 2 :** ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీశ్ ఆత్మహత్య చేసుకున్నారు. ముళ్లకట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్‌లో తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తున్నది. అయితే ఏటూరునాగారంలో ఎన్‌కౌంటర్ జరిగిన రాత్రే ఆయన సూసైడ్ చేసుకోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఉన్నత అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఏటూరునాగారం మండలం చెల్పాక–ఐలాపూర్ అటవీ ప్రాంతంలో ఆదివారం తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరు కొనసాగింది. ఇరువర్గాల మధ్య హోరాహోరీగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు. తెల్లవారుజామున 4 నుంచి 5 గంటల సమయంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్టు సమీప గ్రామాల ప్రజలు చెప్తున్నారు. చెల్పాక పంచాయతీ పరిధిలోని పోలుకమ్మ వాగు గొత్తికోయగూడేనికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న దట్టమైన అటవీ ప్రాంతం పుల్లలమెద తోగు సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ శబరీశ్ పరిశీలించారు. మృతుల్లో నర్సంపేట–ఇల్లందు ఏరియా దళ కమాండర్ కుర్సం మంగు అలియాస్ భద్రు అలియాస్ పాపన్న(35), డివిజన్ కమిటీ సభ్యుడు ఏగోలోపు మల్లయ్య అలియాస్ కోటి(43), ఏరియా కమిటీ సభ్యురాలు ముసకి జమున(23), ఏరియా కమిటీ సభ్యుడు కరుణాకర్(22) ఉన్నట్టు ములుగు ఎస్పీ శబరీశ్ వెల్లడించారు. మిగిలిన వారిని గుర్తించాల్సి ఉన్నదని చెప్పారు. పీఎల్‌జీఏ వారోత్సవాలకు ఒకరోజు ముందు మావోయిస్టు పార్టీకి తెలంగాణలో భారీ దెబ్బ కోలుకోలేని దెబ్బతగిలింది.



# మహిళా కానిస్టేబుల్ దారుణ హత్య

**హైదరాబాద్, డిసెంబర్ 2 :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకున్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పకడ్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవలితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. '8 సంవత్సరాలుగా నేను నాగమణి ప్రేమించుకుంటున్నాం. మా ప్రేమ విషయం తెలిసి ఇంట్లో వాళ్లు నాగమణిని పట్టించుకోవడం మానేశారు. 2021లో ఆమెకు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అంతకుముందు 4 సంవత్సరాలు తను హాస్టల్?లోనే ఉంది. ఆ సమయంలో నేనే ఆమెకు కావాల్సిన అవసరాలు తీర్చి చదివించాను. కానిస్టేబుల్ జాబ్ వచ్చాక తల్లిదండ్రులు ఆమెకు దగ్గరయ్యారు. నవంబర్ 10వ తేదీన యాదగిరిగుట్టలో మేం పెళ్లి చేసుకున్నాం. పెళ్లి చేసుకున్న వెంటనే మాకు ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశాం. మేం పెళ్లి చేసుకున్నప్పటి నుంచి మమ్మల్ని చంపుతామని నాగమణి కుటుంబసభ్యులు బెదిరిస్తూ వచ్చారు. ఈరోజు అనుకున్నట్టే నా భార్యను వాళ్ల తమ్ముడు చంపేశాడు. రాయపోల్ నుంచి హయత్?నగర్ బయలుదేరే ముందు నాకు ఫోన్ చేసింది. మా తమ్ముడు నన్ను చంపేస్తున్నాడు అంటూ ఫోన్ కట్ చేసింది. వెంటనే మా అన్నయ్యకు విషయం చెప్పాను. ఆయన వెళ్లేలోపే రక్తపు మడుగులో నాగమణి కొట్టుకుంటుంది.' అని నాగమణి భర్త శ్రీకాంత్ వివరించారు.



# మహిళలు ఏమైనా కుందేళ్లా?

**పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదు**

**మోహన్ భగవత్ వ్యాఖ్యలపై రేణుకా చౌదరి ఆగ్రహం**

హైదరాబాద్, డిసెంబర్ 2 : వరుసగా పిల్లలను కనడానికి మహిళలు ఏమైనా కుందేళ్లా? అని కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి మండిపడ్డారు. ప్రతి జంట ముగ్గురు పిల్లలను కనాలని ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ ఇటీవల పిలుపునిచ్చారు. దేశంలో జనాభా వృద్ధి రేటు తగ్గుదలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేత రేణుకా చౌదరి తీవ్రంగా స్పందించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని, పిల్లల్ని కంటే ఉద్యోగాలు దొరికే పరిస్థితి కూడా లేదన్నారు. ఉద్యోగం లేని అబ్బాయిలకు అమ్మాయిలను ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రారన్నారు. మోహన్ భగవత్ ఎక్కువమంది పిల్లలను కనాలని చెబుతున్నాడని, కానీ అలా కనేందుకు మహిళలు కుందేళ్లు కాదన్నారు. ఈ మాటలు చెప్పేవాళ్లు ఎంతమంది పిల్లలను పెంచగలరు? అని ప్రశ్నించారు. అలా మాట్లాడేవారి అనుభవాలు ఏమిటో బాగా తెలుసని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న ధరలపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా అనారోగ్యంతో ఆసుపత్రి పాలైతే చికిత్సకయ్యే ఖర్చు భారీగా ఉంటోందన్నారు.



# రాజ్యాంగంపై చర్చకు పార్లమెంట్ రెడీ

మొదటి పేజీ తరువాయి

తేదీల్లో రాజ్యసభలో చర్చించేందుకు తేదీలు ఖరారు చేసినట్లు పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. మంగళవారం నుంచి ఉభయసభలు సజావుగా సాగేలా విపక్షాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.పార్లమెంట్‌లో అదానీ వ్యవహారం, మణిపుర్ పరిస్థితి, సంభాల్ ఘటన వంటి అంశాలపై చర్చ జరపాలని విపక్షాల డిమాండ్ చేశాయి. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష సమావేశంలో విపక్షాలు లేవనెత్తిన పలు అంశాలను చర్చించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం వల్ల కేంద్రం, విపక్షాల మధ్య నెలకొన్న ప్రతిష్టంభనకు తెరపడింది. ముఖ్యంగా లోక్‌సభలో సంభాల్ అంశం, బంగ్లాదేశ్ పరిస్థితులపై చర్చించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. . ఈ సమావేశంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు స్పందించారు. పార్లమెంటు ప్రతిష్టంభనపై కేంద్రం, విపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చాయని... రేపటి నుంచి ఉభయ సభలు సజావుగా నడుస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. అంతేకాకుండా... పార్లమెంటు ఉభయ సభల్లో రాజ్యాంగంపై చర్చ జరగనుందని వెల్లడించారు. లోక్ సభలో డిసెంబరు 13, 14 తేదీల్లో... రాజ్యసభలో డిసెంబరు 16, 17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ చేపడుతున్నట్టు కిరణ్ రిజిజు వివరించారు. రాజ్యాంగంపై మొదట లోక్ సభలో చర్చించాలన్న నిర్ణయానికి అందరూ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. ఏదైనా అంశాన్ని లేవనెత్తాలనుకుంటే నోటీసు ఇవ్వడం ద్వారా మాట్లాడొచ్చని, అంతే తప్ప సభలో గందరగోళం సృష్టించే ప్రయత్నం మంచిది కాదని స్పీకర్ చెప్పారని వెల్లడించారు. స్పీకర్ ప్రతిపాదనకు అందరూ సమ్మతించారని తెలిపారు.

# తెలంగాణ సమాజమే మా కుటుంబం

మొదటి పేజీ తరువాయి

రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల హెచ్‌ఎండీఏ మైదానంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. 108, 102 వాహనాలను జెండా ఊపి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... తమ ప్రభుత్వం తొలి ప్రాధాన్యత విద్య, వైద్యం అన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ఈ రెండింటిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఏడాదిలోపు తమ ప్రభుత్వం వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. వైద్య శాఖ బలోపేతమైతేనే ఆరోగ్య తెలంగాణ నిర్మాణమవుతుందన్నారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వైద్య శాఖలో ఎవరూ భర్తీ చేయలేదన్నారు. దేశంలోనే అత్యధిక డాక్టర్లను అందించే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ సమాజమే తమ కుటుంబం అనుకొని తాము ఉద్యోగాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ఎనిమిది మెడికల్ కాలేజీలను ఇచ్చి కనీస వసతులు కల్పించలేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఉద్యోగాలు ఊడితేనే యువతకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పరీక్షలు వాయిదా వేయమని చాలామంది డిమాండ్ చేశారని, కానీ విద్యార్థుల విలువైన సమయం వృథా అవుతుందని అలా చేయలేదన్నారు. కానీ గత ప్రభుత్వం పలుమార్లు వాయిదా వేసిందన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని... తాము మాత్రం పంటలు వేసేలా ప్రోత్సహించామన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ ప్రకటించామని గుర్తు చేశారు. తాము అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు. రైతుల ఖాతాల్లో రుణమాఫీ



డబ్బులు పడుతుంటే కొంతమందికి భయం పట్టుకుందన్నారు. సంక్రాంతికి ముందు గంగిరెద్దుల వాళ్లు వచ్చినట్లు కొంతమంది వస్తారని, కానీ వారు వచ్చేది పంచాయతీ ఎన్నికల కోసమే అన్నారు. సీఎంగా తన పనిని ఆపి పక్కన పెడితే... అభివృద్ధి ఆగిపోతుందన్నారు. అందుకే తాను పని మీద దృష్టి సారించానన్నారు. మీరు (కార్యకర్తలు, ప్రజలు) భుజాలపై మోస్తేనే తాము అధికారంలో కూర్చున్నామన్నారు. మాకు కుర్చీ రావడానికి కారణం ఈ ప్రజలు, కార్యకర్తలే అన్నారు. కాబట్టి ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యత మీదే అన్నారు. అందుకే ప్రతిపక్షం చేసే తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టే బాధ్యత కూడా మీదేనని సభకు వచ్చిన వారిని ఉద్దేశించి అన్నారు. పేదలపై కరెంట్ బిల్లు భారం తప్పించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకాన్ని అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం కింద నెలకు 200 యూనిట్ల లోపు విద్యుత్ ను వినియోగించే కుటుంబాలకు ప్రభుత్వం ఉచితంగా కరెంట్ అందిస్తోంది. దీంతో ఆయా కుటుంబాలకు కరెంట్ బిల్లు చెల్లించే అవసరం తప్పింది. ఆమేరకు కుటుంబాలపై భారం తగ్గింది. ఈ పథకంపై తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. పేదల ఇంట విద్యుత్ వెలుగులు పంచాలన్న ప్రజా ప్రభుత్వ సంకల్పం సత్ఫలితాలను ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద కేవలం హైదరాబాద్ లోనే 10.52 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నాయని సీఎం చెప్పారు. ఈ పరిణామం హర్షణీయం అని పేర్కొన్నారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా ఇందిరమ్మ పాలన నిలుస్తోందని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం

ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్‌లో 108, 102 వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 108 సర్వీసుల కోసం 136 అంబులెన్సులు, 102 సర్వీసుల కోసం 77 అంబులెన్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు స్టాళ్లను ఇతర మంత్రులు, నేతలతో కలిసి సీఎం పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలను సీఎం రేవంత్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. 33 ట్రాన్స్‌జెండర్ల క్లీనిక్‌లను ప్రారంభించడంతో పాటు 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 24మంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు నియామక పత్రాలు అందజేశారు. మైత్రి ట్రాన్స్ క్లీనిక్‌లు ప్రతి గురువారం సేవలందించనున్నాయి. కొత్తగా ప్రారంభించిన వాటితో కలిపి రాష్ట్రంలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలల సంఖ్య 37కి పెరిగింది.

# సరికొత్తగా తెలంగాణ తల్లి విగ్రహం

మొదటి పేజీ తరువాయి

పెద్ద అంబర్ పేట గండి చేరువు దగ్గరలోని ఓ శిల్పి దీన్ని తయారు చేస్తున్నారు.. తెలంగాణ సచివాలయం ముందు దీని కోసం ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమి పూజ చేశారు. డిసెంబర్ 9 న ఆవిష్కరించడానికి రేడి అవుతున్నారు.. దీనిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు సీఎం%ా%ఈ ఏడాది ఫిబ్రవరి 4న కేబిటనేట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ప్రభుత్వం చేసిన ప్రకటన. డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో కొత్తగా రూపొందిస్తున్న తెలంగాణ తల్లి విగ్రహంపై స్పెషల్ గా ఫోకస్ చేస్తుంది సర్కార్.. దీని కోసం స్వయంగా శిల్పులతో రేవంత్ సమావేశాలు నిర్వహించారు. దాని తర్వాత డిజైన్ ను ఫైనల్ చేశారు.. సగటు తెలంగాణ మహిళ రూపంలో తెలంగాణ తల్లి ఉండనున్నట్లుగా విగ్రహానికి సంబంధించి అన్ని భాధ్యతలు చూస్తున్న వెల్లడించారు. తెలంగాణ వ్యవసాయం, బతుకమ్మ, శ్రమ జీవనం, పోరాటం, ఇలా అన్ని సందేశాలు ఇచ్చే విధంగా తెలంగాణ తల్లి విగ్రహన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ఇప్పటికే సీఎం రెండు మూడు



సార్లు ఏవరికీ చేప్పకుండా విగ్రహం తయారు చేస్తున్న ప్రాంతానికి వెళ్లి పరిశీలించినట్లు చెప్పారు. ఇక తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయబోయే ప్రదేశంలో పెద్ద ఫౌంటైన్‌ను, రాత్రికాగానే లేజర్ ఫౌంటైన్ ను ఏర్పాటు చేయనున్నారు. దీన్ని ట్యాంక్ బండ్ పైకి, ఎన్టీఆర్ మార్గ్ లోకి వచ్చే సందర్శకులకు సైతం అనుమతి ఇవ్వనున్నారు.. ఇప్పుడు పెట్టబోయే విగ్రహం కోసం సాదరణ సందర్శకుల కోసం ప్రత్యేక గేటును కూడ ఏర్పాటు చేయనున్నారు. అయితే.. ప్రస్తుతం సర్కార్ ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తుంది.. డిసెంబర్ 9వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగనున్నాయి..డిసెంబరు 9వ తేదీన కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా.. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. సోనియా గాంధీ జన్మదినంతో పాటు ప్రజా పాలన ఏడాది విజయోత్సవాలను ఘనంగా నిర్వహించేలా రేవంత్ రెడ్డి సర్కార్ ప్లాన్ చేసింది.



# కోకాకోలా కంపెనీని ప్రారంభించిన సిఎం రేవంత్

**సిద్దిపేట, డిసెంబర్ 2 :** సిద్దిపేట జిల్లా బండ తిమ్మాపూర్‌లో రూ.1000 కోట్లతో నిర్మించిన కోకాకోలా కంపెనీని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్లాంట్‌లో కలియతిరిగారు. కూల్ డ్రింక్ తయారీ వివరాలను అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించడం ఇదే తొలిసారి. సీఎం వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కొండా సురేఖ ఉన్నారు. సీఎం పర్యటన సందర్భంగా కంపెనీలోకి కాంగ్రెస్ నేత నర్సారెడ్డిని పోలీసులు అనుమతించకపోవడంతో కార్యకర్తలు ఆందోళనకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. కంపెనీ గేటు ధ్వంసం చేసి కార్యకర్తలు లోపలికి దూసుచ్చినట్లు సమాచారం.

# జీవో 317పై కసరత్తు

**హైదరాబాద్, డిసెంబర్ 2:** జీవో 317కు సంబంధించి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు అనుగుణంగా సీఎస్ శాంతికుమారి మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ మేరకు మార్గదర్శకాలతో కూడిన జీవో ఎంఎస్ నెం. 243, 244, 245 జారీ చేశారు. మెడికల్, స్పౌస్, మ్యూచువల్ ఆధారంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని వీటికి సంబంధించిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మూడు కేటగిరీలకు సంబంధించి విడివిడిగా మార్గదర్శకాలను జారీ చేశారు. ఖాళీలకు లోబడి స్థానిక కేడర్‌లో మార్పు, బదిలీకి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది.

## సుప్రీం కోర్టులో అగ్నిప్రమాదం

మొదటి పేజీ తరువాయి

వెంటనే అప్రమత్తమైన కోర్టు భద్రతా సిబ్బంది.. అగ్నిమాపక శాఖ అధికారుల సాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ ఘటనతో 11వ నంబర్ గదిలో జరగాల్సిన బెంచ్ విచారణలను తాత్కాలికంగా రద్దు చేశారు.

# చేవెళ్ల వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

**అదుపుతప్పి దూసుకెళ్లిన లారీ**

**ముగ్గురు చిరు వ్యాపారులు దుర్మరణం.. ముఖ్యమంత్రి తీవ్ర దిగ్భ్రాంతి**

**వికారాబాద్, డిసెంబర్ 2 :** రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. చేవెళ్ల మండలం ఆలూరు స్టేజి వద్ద ఓ లారీ బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ముగ్గురు దుర్మరణం చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. లారీ బీభత్సంతో ఈ ప్రాంతం భీతావహంగా మారంది. హైదరాబాద్ –బీజాపూర్ రహదారి పక్కన దాదాపు 50 మంది కూరగాయలు విక్రయిస్తుండగా.. వారిపైకి లారీ దూసుకెళ్లడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దూసుకొస్తున్న లారీని చూసి అక్కడి జనమంతా భయంతో పరుగులు తీశారు. వ్యాపారులపైకి దూసుకెళ్లిన లారీ చెట్టును ఢీకొట్టి ఆగింది. లారీ డ్రైవర్ మాత్రం క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. హైదరాబాద్ నుంచి వేగంగా వస్తున్న ఈ లారీ ఢీకొట్టడంతో చెట్టు నేలకూలింది. ఈ ఘటనతో హైదరాబాద్– బీజాపూర్ రహదారిపై భీతావహ వాతావరణం నెలకొంది. లారీ సృష్టించిన బీభత్సంలో మృతులను రాములు (ఆలూరు), ప్రేమ్ (ఆలూరు), సుజాత (ఖానాపూర్)గా గుర్తించారు. ఈ ఘటనలో మరికొందరికి గాయాలైనట్లు తెలుస్తోంది. క్షతగాత్రులను చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. దాదాపు వంద మీటర్ల దూరం నుంచే లారీ అదుపు తప్పిన విషయాన్ని గమనించిన



కూరగాయల వ్యాపారులు పరుగులు పెట్టారు. రంగంలోకి దిగిన పోలీసులు కూలిన చెట్టును జేసీబీతో పక్కకు తొలగించారు. ఘటనా స్థలానికి కి.మీల దూరంలో ఆదివారం కూడా రోడ్డు ప్రమాదం జరిగింది. లారీ, కారు ఢీకొని బీడీఎల్ ఉద్యోగి దంపతులు దుర్మరణం చెందారు. వరుస ప్రమాదాలతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డును విస్తరించాలని ఏళ్ల తరబడి కోరుతున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మృతుల కుటుంబాలకు సీఎం సంతాపం తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

ఉద్యమ కెరటం
నిజం..రక్షిత రక్షిత:
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
మంగళవారం
3 డిసెంబర్ 2024


# 2047 నాటికి విక్షిత్ భారత్ లక్ష్యం

- ఉద్యోగుల శిక్షణకు స్వదేశీ ఫ్రేమ్‌వర్క్
- వికాస్, గర్వ, కర్తవ్య, ఐక్యత అనే నాలుగు సందేశాలతో రూపకల్పన
- హెచ్‌ఆర్ సభ్యుడు ఆర్ బాలసుబ్రహ్మణ్యం వెల్లడి





**న్యూఢిల్లీ, నవంబర్ 2 :** స్వాతంత్ర్యం చ్చిన తర్వాత మొదటిసారి భారతదేశంలో నైపుణ్యాభివృద్ధికి స్వదేశీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించింది కేంద్ర ప్రభుత్వం. 2047 నాటికి విక్షిత్ భారత్ అనే మోదీ గారి లక్ష్యానికి అనుగుణంగా ఈ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఆధునిక బ్యూరోక్రసీకి శిక్షణ ఇవ్వడానికి 2021లో ప్రధాని మోదీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కెపాసిటీ బిల్డింగ్ కమిషన్ ద్వారా దీనిని డెవలప్ చేశారు. కర్మయోగి కాంపిటెన్సీ ఫ్రేమ్ వర్క్ పేరుతో రూపొందించిన ఈ కోర్సు.. ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌తో సహా ప్రభుత్వ శిక్షణా అకాడమీలలో కోర్సులు, వర్క్‌షాప్‌లకు పునాదిగా ఉపయోగిస్తున్నారు. ఈ ఫ్రేమ్‌వర్క్‌లో అంశాలను భగవద్గీతలోని అంశాల ఆధారంగా పేర్కొన్నారు. సహకారం, స్వాధ్యాయ, రాజ్య కర్మ, స్వధర్మం అనే నాలుగు ప్రధాన ధర్మాలను పెంపొందించడానికి ఈ ఫ్రేమ్ వర్క్‌లో అంశాలను ప్రస్తావించారు. 3.2 మిలియన్ల మంది పౌర సేవలకు శిక్షణిచ్చేందుకు ఈ మొట్టమొదటి మేడ్ ఇన్ ఇండియా మాడ్యుల్‌ను రూపొందించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులుకు శిక్షణ ఇచ్చేందుకు ఈ మాడ్యుల్‌ను రూపొందించారు. ఈ విషయమై కెపాసిటీ బిల్డింగ్ కమిషన్‌లోని హెచ్‌ఆర్ సభ్యుడు ఆర్ బాలసుబ్రహ్మణ్యం పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. బ్యూరోక్రసి శిక్షణా ఫ్రేమ్‌వర్క్ విషయంలో ఇప్పటి వరకు పశ్చిమ దేశాలను అనుకరిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు స్వంత ఫ్రేమ్ వర్క్‌ను ఉపయోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఫ్రేమ్ వర్క్ భారతీయ నాలెడ్జ్ సిస్టమ్, భగవద్గీత సూత్రాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈ ఫ్రేమ్ వర్క్‌ను డెవలప్ చేయడానికి 18 నెలలకు పైగా సమయం తీసుకున్నామని బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ ఫ్రేమ్ వర్క్ దాదాపు 60 మంత్రిత్వ శాఖలు, 93 విభాగాలతో పాటు వాటి కింద 2,600 పైగా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల అవసరాలను తీర్చాలని భావిస్తోంది. కమిషన్ ప్రతి ఉద్యోగి వారి సంబంధిత పని విభాగాలలోని పాత్రలను మ్యాప్ చేసిందని, ఆశించిన ఫలితాలను సాధించడానికి అవసరమైన నిర్దిష్ట సామర్థ్యాలను గుర్తించిందని డాక్టర్ ఆర్ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఫ్రేమ్‌వర్క్‌లోని అంశాలపై కమిషన్ ఎలా నిర్ణయం తీసుకుందనే దానిపై బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. 'భారతదేశ భవిష్యత్తును నిర్దేశించడానికి ప్రధాని మోదీ చెప్పిన విషయాలను పరిగణలోకి తీసుకున్నాము. ప్రధాని మోదీ చెప్పిన వికాస్, గర్వ, కర్తవ్య, ఐక్యత అనే నాలుగు సందేశాలను గుర్తించాము. ఈ నాలుగు తీర్మానాలను సాధించడానికి, ప్రభుత్వ అధికారులు నాలుగు పునాది విలువలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని మా పరిశోధనలో తేలింది. వీటికి అనుగుణంగా ఫ్రేమ్ వర్క్‌ను డిజైన్ చేశామని' చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే ఫ్రేమ్‌వర్క్ అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు భౌతికంగా శిక్షణను అందించడానికి వార్షిక జాతీయ అభ్యాస వారోత్సవాన్ని నిర్వహించాలని కేంద్రం యోచిస్తోంది. ఇటీవల ఢిల్లీలో ఈవారం మొదటి ఎడిషన్ ముగిసింది. ఇందులో కేంద్ర, రాష్ట్రాలల నుంచి 4.8 మిలియన్ల మంది పౌర సేవకులను ఆకర్షించింది. 43 శాతం మంది కనీసం నాలుగు కోర్సులను పూర్తి చేసారు.




# మాట మార్చడంలో సీఎం రేవంత్‌రెడ్డి పీహెచ్‌డీ

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెండు నాల్కల ఆణిముత్యాలను తెలంగాణ భవన్ వేదికగా హరీశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతుబంధు, బతుకమ్మ చీరలు, ఎల్‌ఆర్‌ఎస్, పోటీ పరీక్షల వాయిదా, కులగణన సర్వే, కూల్చివేతలు, ఏక్ పోలీసు, మద్యం అమ్మకాలు, కాళేశ్వరం ప్రాజెక్టు, సోనియా గాంధీ బలిదేవత, పార్టీ ఫిరాయింపులు, శిలాఫలకాలు, పేపర్ యాడ్స్, మూసీ అభివృద్ధి, అడ్వైజర్లకు కేబినెట్ హోదా, యూట్యూబ్ చానెల్స్, ప్రజాస్వామ్య పునరుద్ధరణ, బూటకపు ఎన్‌కౌంటర్లపై రేవంత్ రెడ్డి మాట్లాడిన డబుల్ స్టాండర్డ్స్‌ను హరీశ్‌రావు వీడియో ఆధారాలతో ప్రజలకు చూపించారు. పై అంశాలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక ఏం మాట్లాడిండు అనే విషయాలను కళ్లకు కట్టినట్లు తెలిపారు హరీశ్‌రావు. కేసీఆర్ రెండు పంటలకే రైతుబంధు ఇస్తున్నాడు.. మేం అధికారంలోకి వస్తే మూడు పంటలకు రైతుబంధు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలను హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇక మంచి డిజైన్లతో ప్రతి ఆడబిడ్డకు రెండు చీరలు పంపిణీ చేస్తామన్న విషయాన్ని కూడా గుర్తు చేశారు హరీశ్‌రావు. ఎల్‌ఆర్‌ఎస్ విషయంలో రేవంత్ రెడ్డి మాట మార్చిన తీరును కూడా వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి పోటీ పరీక్షల విషయంలో రేవంత్ రెడ్డిది డబుల్ స్టాండ్ కాదు.. ట్రిపుల్ స్టాండ్ అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. కుల గణన సర్వేపై రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడారో విషయాన్ని హరీశ్‌రావు వివరించారు. ఇక కూల్చివేతల విషయానికి వస్తే.. తెలియక, అమాయకంగా కొనుగోలు చేసిన వారి విషయంలో రెగ్యులరైజ్ చేయొచ్చు కదా అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాట్లాడిండు.. అధికారంలోకి వచ్చాక కూల్చివేతలపై రేవంత్ రెడ్డి మాట మార్చారని హరీశ్‌రావు మండిపడ్డారు. అధికారం కోసం ఏక్ పోలీసు.. తర్వాత నో పోలీసు అని రేవంత్ అన్నారు. బెల్ట్ షాపుల వల్ల సంసారాలు నాశనం అవుతున్నాయి. ఇప్పుడేమో పల్లెలు తాగాలి.. ఖజానాలు నిండాలనే ధోరణితో విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు అనుమతి ఇస్తున్నారని రేవంత్ అరాచకాలపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం, కూలిపోవడం జరిగిపోయిందని రేవంత్ వ్యాఖ్యానిస్తే.. కానీ ఆయన మంత్రివర్గంలో ఉన్న కొండా సురేఖ రంగ నాయక సాగర్ ద్వారా నీళ్లు విడుదల చేసిందని హరీశ్‌రావు గుర్తు చేశారు. టీడీపీలో ఉన్నప్పుడు సోనియా గాంధీ బలి దేవత అని అన్నడు. ఇప్పుడేమో సోనియమ్మ మా అమ్మ.. నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డలకు కన్నతల్లి అని అంటుండు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిని రాళ్లతో కొట్టి చంపండి అని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్నడు.. ఇప్పుడేమో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నడు. శిలాఫలకాలపై కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని ఎందుకు రాస్తున్నారు.. తెలంగాణ ముఖ్యమంత్రి అని రాయొచ్చు కదా..? అని ప్రశ్నించాడు. ఇప్పుడేమో ప్రతి శిలాఫలకంపై తన(రేవంత్ రెడ్డి) బొమ్మ వేయించుకుంటున్నాడంటూ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. బీఆర్‌ఎస్ హాయంలో అడ్వైజర్లకు కేబినెట్ హోదా కల్పిస్తే.. ప్రభుత్వ సలహాదారులకు కేబినెట్ హోదాకు వ్యతిరేకంగా కోర్టుల్లో పిటిషన్లు వేసిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడేమో కాంగ్రెస్ ప్రభుత్వంలో అదే సలహాదారులకు కేబినెట్ హోదా కల్పించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

# మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచండి

## పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు

## ఏటూరునాగారం ఎన్‌కౌంటర్‌పై పూర్తయిన విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 2 :** ఏటూరు నాగారంలో మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పోలీసులు బూటకపు ఎన్‌కౌంటర్ చేశారని పౌరహక్కుల సంఘం తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. భోజనంలో మత్తుపదార్థాలు కలిపి మావోయిస్టులను కస్టడీలోకి తీసుకున్నారని, చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని న్యాయస్థానానికి తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలపై తీవ్ర గాయాలు ఉన్నాయని న్యాయవాది కోర్టులో వాదించారు. కనీసం వారి మృతదేహాలను కుటుంబ సభ్యులకు చూపించకుండా పోస్టుమార్టం చేశారన్నారు. ఎన్?హెచ్?ఆర్సీ నిబంధనలకు విరుద్ధంగా మావోయిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించారని హైకోర్టుకు తెలిపారు. అనంతరం ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదిస్తూ, పోలీసులు భద్రత దృష్ట్యా మృతదేహాలను ఆసుపత్రికి తరలించామని కోర్టుకు తెలిపారు. కేఎంసీ వైద్య నిపుణుల ఆధ్వర్యంలోనే పోస్టుమార్టం నిర్వహించారని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియను మొత్తం వీడియో తీశారని పేర్కొన్నారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు మావోయిస్టుల మృతదేహాలను భద్రపరచాలని పోలీసులకు ఆదేశాలిచ్చింది. అలాగే మృతదేహాలను కుటుంబ సభ్యులకు, బంధువులకు చూపించాలని తెలిపింది. ఈ విషయంపై తదుపరి విచారణను రేపటికి(03-12-2024)కి హైకోర్టు వాయిదా వేసింది. మావోయిస్టుల ఎన్?కౌంటర్?పై డీజీపీ జితేందర్? రెడ్డి స్పందించారు. మావోయిస్టులపై విషపదార్థాలు ప్రయోగించారనేది దుష్ప్రచారమని అన్నారు. మావోయిస్టులు స్పృహ కోల్పోయాక కాల్పులు జరిపామనడం అవాస్తమని తెలిపారు. వారు అత్యాధునిక ఆయుధాలతో పోలీసులపై కాల్పులు జరిపారని వివరించారు. పెట్రోలింగ్? చేస్తున్న పోలీసులపై మావోయిస్టులు కాల్పులు జరపడంతో, పోలీసులు ఎదురు తిరిగి కాల్పులు జరపడంతో ఏడుగురు మావోయిస్టులు మరణించారని వెల్లడించారు. హైకోర్టు, ఎన్?హెచ్?ఆర్సీ సూచనల మేరకు శవపరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఎన్?కౌంటర్? కేసు దర్యాప్తు అధికారిగా వేరే జిల్లా డీఎస్పీని నియమించినట్లు డీజీపీ జితేందర్? ప్లెస్? నోట్?లో వివరాలు వెల్లడించారు. కాగా ములుగు జిల్లా ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్?లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ బూటకు ఎన్?కౌంటర్?పై తెలంగాణ హైకోర్టులో పౌరహక్కుల సంఘం లంచ్ మోషన్ పిటిషన్?ను దాఖలు చేసింది. మావోయిస్టుల భోజనంలో విషప్రయోగం జరిగిందని పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై న్యాయస్థానం మధ్యాహ్నం విచారణను చేపట్టింది. మృతదేహాలను వైద్య నిపుణుల సమక్షంలో పోస్టుమార్టం జరపాలని పిటిషన్?లో పౌరహక్కుల సంఘం పేర్కొంది. పోస్టుమార్టాన్ని వీడియో ద్వారా రికార్డు చేయాలని సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులు మోహరించారు. మరోవైపు కుర్సం మంగు, అలియాస్ భద్రుపై రూ.20 లక్షల రివార్డు ఉన్నట్లు జిల్లా ఎస్పీ శబరీష్? తెలిపారు. పూలకొమ్మ అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేస్తున్న గ్రౌండ్స్? బలగాలపై మావోయిస్టులు దాడి చేయడంతో ఆత్మ రక్షణ నిమిత్తం కాల్పులు జరిపామని తెలిపారు. మావోయిస్టుల మృతదేహాల తరలింపులో హైడ్రామా చోటుచేసుకుంది. తెల్లవారుజామున ఎన్?కౌంటర్ జరిగినా, రాత్రి ఏడు గంటల వరకూ మృతదేహాల తరలింపు జరగలేదు. తొలుత ములుగు ఏరియా ఆసుపత్రికి మృతదేహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. ఫ్రీజర్లను సైతం సిద్ధం చేశారు. ఆఖరి నిమిషంలో రాత్రి పదకొండున్నర గంటల ప్రాంతంలో ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఇవాళ ఫోరెన్సిక్ వైద్యులు శవ పరీక్షలు నిర్వహించిన అనంతరం, మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించనున్నారు. వారం రోజుల పాటు పీపుల్స్ గెరిల్లా ఆర్మీ వారోత్సవాలు జరుగుతాయని మావోయిస్టులు ముందే ప్రకటించగా, దానికి ఒకరోజు ముందే ఈ ఘటన జరగడంతో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ములుగు ఎన్?కౌంటర్? ఘటనపై తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు పలు సందేహాలు వెలిబుచ్చుతున్నారు. పోలీసులెవ్వరికీ గాయాలు కాలేదని, అసలు ఎన్?కౌంటర్? జరిగినట్లు లేదని, అన్నంలో విషం పెట్టి, స్పృహ కోల్పోయిన తర్వాత చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని సంఘం నేతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్?కౌంటర్?పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నిపుణులైన వైద్య బృందం పర్యవేక్షణలో వైద్య పరీక్షలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు. ఘటనా స్థలం నుంచి ఆయుధాలు, కిట్ బ్యాగులు, మావోయిస్టు విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నామని పోలీసులు తెలిపారు.

# నన్ను కాల్చి చంపినా నేను పేదల పక్షానే ఉంటా : ప్రవీణ్‌కుమార్

మొదటి పేజీ తరువాయి



తీవ్రంగా స్పందించారు. మీ సోషల్ మీడియా లీకులు, మీరిచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మతిస్థిమితం లేని మంత్రులు, ఎమ్మెల్యేలు, మరెందరో చిల్లర మూకలు నాపై చేస్తున్న దాడికి నేను బెదరను. మీరేసే తాయిలాలకు గతంలో లొంగలేదు, భవిష్యత్తులో కూడా లొంగను. మీరు స్కూళ్లకు తాళాలు వేసుకుంటెనో, పోలీసులతో మమ్ముల అరెస్టు చేయిస్తేనో మా గురుకుల బాట ఆగుతదనుకుంటే మీ అంత మూరు?లు ఇంకొకరుండరు అని రేవంత్ రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ఇక అసలు విషయానికొస్తే.. మీరు ఎందుకు నిజాలను దాచిపెట్టాలని అనుకుంటున్నారో ప్రజలకు చెప్పండి. మీరు చెప్పకపోతే వాటిని చెప్పాల్సిన బాధ్యత మా పిల్లలకోసం మా బీఆర్‌ఎస్ పార్టీపై ఉంది. మీ బంగళాలో బతికే నలుగురి కోసం నలభై మంది పనిచేయొచ్చు కానీ, మా పేద పిల్లలు చదువుకునే హయత్ నగర్ ప్రతిభా పాఠశాలలో 600 మంది విద్యార్థుల స్కూల్‌ను శుభ్రం చేయడానికి కేవలం ఒకటే ఒక వృద్ధ మహిళను ఎట్ల పెడుతరు..? అదీ ఆమెకు టైంకు జీతాలు ఇవ్వకుండా..? అని ఆర్ఎస్పీ నిలదీశారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిభావంతులైన పేద పిల్లలను ఎంట్రన్స్ ద్వారా సెలక్టు చేసి వాళ్లకు అవసరమైన ఉపాధ్యాయులను ఇవ్వకపోతే వాళ్ల భవిష్యత్ కు భరోసా ఎవ్వరు..? హయత్ నగర్‌లో ఇంటర్మీడియట్‌కు ఇప్పటికీ ఇద్దరు జూనియర్ లెక్చరర్స్ లేరని పిల్లలు కన్నీరు పెట్టుకున్నారు. వాళ్లు పరీక్షలు ఎట్ల పాసైతరు? మీ పిల్లలకు టీచర్లు లేకపోతే మీరు ఊరుకుంటారా? ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పిల్లలు ఇంగ్లీష్ మాట్లాడలేని పరిస్థితి దాపురించిన పరిస్థితిని మీరెట్ల చూస్తరు? అని రేవంత్ రెడ్డిని ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# కేసీఆర్ ఒక మొక్క కాదు.. వేగుచుక్క : కవిత


**హైదరాబాద్, నవంబర్ 2:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ మొక్క అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి కేసీఆర్ ఒక వేగుచుక్క అని కొనియాడారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని కవిత ప్రశంసించారు. ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోబోము. ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని కవిత విమర్శించారు.

# 80 వేల పాయింట్లు దాటిన సెన్సెక్స్

**న్యూఢిల్లీ, నవంబర్ 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ఈ ఉదయం నష్టాల్లో ప్రారంభమైన మార్కెట్లు... మధ్యాహ్నం తర్వాత మళ్లీ పుంజుకున్నాయి. ఇన్ఫోసిస్, రిలయన్స్ వంటి కంపెనీల షేర్లు మార్కెట్లను ముందుండి నడిపించాయి. సెన్సెక్స్ మరోసారి 80 వేల మార్కును అధిగమించింది. ఈరోజు ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 445 పాయింట్లు లాభపడి 80,248కి ఎగబాకింది. నిఫ్టీ 144 పాయింట్లు పెరిగి 24,276 వద్ద స్థిరపడింది. అల్ట్రాటెక్ సిమెంట్ (3.93%), జేఎస్ డబ్ల్యూ స్టీల్ (2.47%), అదానీ పోర్ట్స్ (2.18%), టెక్ మహీంద్రా (1.81%), టైటాన్ (1.73%). ఎన్టీపీసీ (-1.55%), కొటక్ బ్యాంక్ (-0.70%), హిందుస్థాన్ యూనిలీవర్ (-0.69%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-0.60%), పవర్ గ్రిడ్ కార్పొరేషన్ (-0.49%). మరోవైపు కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులు చవిచూస్తున్న బంగారం, వెండి ధరలు నిన్న స్వల్పంగా పుంజుకున్నాయి. 24 క్యారెట్ల పుత్తడి ధర పది గ్రాములకు 630 పెరిగి 78,120కి చేరుకుంది. అదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధరపై 780 పెరిగి 78,120కి, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రేటు రూ.71,610కి చేరింది. వెండి హైదరాబాద్, విజయవాడ, చెన్నైలో కిలో వెండి 1,00,100 ఉండగా.. ఢిల్లీ, ముంబైలో 91,600 ఉంది.

# 'ప్రగతి'తో పరుగులు పెడుతోన్న అభివృద్ధి

- మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోంది
- 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌ల వేగవంతం
- సైద్ బిజినెస్ స్కూల్, గేట్స్ ఫౌండేషన్ వెల్లడి
- ప్రధాని మోడీ పనితీరుపై ఆక్స్‌ఫర్డ్ ప్రశంసలు



**న్యూఢిల్లీ, నవంబర్ 2 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డిజిటల్ గవర్నెన్స్ ప్లాట్‌ఫారమ్ ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ ద్వారా మౌలిక సదుపాయాల కల్పన వేగంగా అమలవుతోందని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, గేట్స్ ఫౌండేషన్ అధ్యయనాల్లో వెల్లడైంది. 'ప్రగతి ప్లాట్ ఫామ్ దేశవ్యాప్తంగా 340 ప్రాజెక్ట్‌లను వేగవంతం చేసింది. దీని విలువ సుమారు 205 బిలియన్ల డాలర్లు. 'ఇది కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల రూపకల్పన విషయంలో రెడ్ టేప్ బ్యూరోక్రసీని తగ్గించడానికి వీలు కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 44 ప్రగతి సమావేశాలు నిర్వహించి మొత్తం రూ.18.12 లక్షల కోట్లతో 355 ప్రాజెక్టులపై సమీక్షించారు 'అని డిసెంబర్ 2 న విడుదల చేసిన అధ్యయనంలో వెల్లడించాయి. కాగా తాజా సమావేశంలో రోడ్డు కనెక్టివిటీకి సంబంధించి రెండు, రెండు రైలు, బొగ్గు, విద్యుత్, జలవనరుల రంగాల్లో ఒక్కో ప్రాజెక్టుతో సహా ఏడు ప్రాజెక్టులపై సమీక్ష జరిగింది. ఈ ప్రాజెక్టుల వ్యయం మొత్తం రూ.76,500 కోట్లకు పైగానే. ఈ ప్రాజెక్టులు 11 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సంబంధించినవి. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జార?ండ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, ఒడిశా, గోవా, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, ఢిల్లీలో ఈ ప్రాజెక్టులు ఉన్నాయి. 340 ప్రాజెక్టులలో చాలా వరకు మూడు నుండి 20 సంవత్సరాల వరకు గడువు ముగిసినట్లు కేస్ స్టడీ పేర్కొంది. ప్రగతి ప్లాట్ ఫామ్ లో ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ఉంది. ఇది దశాబ్దాల నుండి నెలల వరకు ఆలస్యాన్ని తగ్గించడంలో సహాయపడింది. 2015లో ప్రారంభించబడిన ప్రగతి ప్లాట్‌ఫారమ్ ప్రజల ఫిర్యాదులను పరిష్కరిస్తుంది, అలాగే ముఖ్యమైన కేంద్ర కార్యక్రమాలను అలాగే రాష్ట్రాలు ఫ్లాగ్ చేసిన ప్రాజెక్టులను పర్యవేక్షిస్తుంది. వాటిని సమీక్షిస్తుంది. అలాగే కేస్ స్టడీ కొన్ని ప్రాజెక్ట్‌లను హైలైట్ చేస్తుంది. జమ్మూ కాశ్మీర్‌లోని చీనాబ్ వంతెన, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైలు వంతెన, అస్సాంలోని బ్రహ్మపుత్రపై బోగీబీల్ వంతెన, 2018లో పూర్తయింది. జల్ జీవన్ మిషన్, భారతదేశంలోని ప్రతి గ్రామీణ గృహానికి ఇండోర్ ట్యాప్ వాటర్ కనెక్షన్‌లను అందించే కార్యక్రమం. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ, రాష్ట్ర స్థాయి అమలు చేసే ఏజెన్సీల మధ్య మెరుగైన సమన్వయాన్ని సులభతరం చేయడం ద్వారా ప్రగతి సమీక్షలు ఈ చొరవపై పురోగతిని వేగవంతం చేయడంలో సహాయపడ్డాయి. "ఉదాహరణకు 2021లో జరిగిన ఒక సమీక్ష, ఆరు నెలల వ్యవధిలో నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త కుళాయి కనెక్షన్‌ల రేటులో 20 శాతం పెరుగుదలకు దారితీసింది' అని అధ్యయనం తెలిపింది. '2019లో, మొత్తం భారతీయ కుటుంబాలలో కేవలం 17 శాతం మాత్రమే నీటి సరఫరాను కలిగి ఉన్నాయిబీ నవంబర్ 2024 నాటికి, 79 శాతం మంది ఉన్నారు' అని ఈ అధ్యయనాల్లో తేలింది.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షణ రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



మంగళవారం
3 డిసెంబర్ 2024

# ఫారెస్ట్ అధికారుల అసమర్ధత వల్లే పులి దాడులు

## ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** ఫారెస్ట్ అధికారులు ఎంతసేపూ అక్రమ సంపాదన మీద దృష్టి పెట్టారని, అందుకే అటవీ సంరక్షణ, పులుల సంరక్షణ మీద దృష్టి పెట్టలేకపోతున్నారని సిర్పూర్ శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు విమర్శించారు. పట్టణంలోని తన నివాసంలో ఎమ్మెల్యే సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎంతసేపూ ఫారెస్ట్ కేసులు పెట్టి డబ్బులు గుంజుదామనే యావలో ఉన్న ఫారెస్ట్ అధికారులు వెంటనే జిల్లాను వదిలి వెళ్తే ఈ జిల్లా బాగుపడుతుందని సూచించారు. పులుల దాడుల్లో మనుషులు, మనుషుల వలన పులులు చనిపోవడం అంటే ఇది పూర్తిగా ఫారెస్ట్ అధికారుల అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.గత రెండేళ్లలో పులి నలుగురిని పొట్టన పెట్టుకుందని, అలాగే ఏనుగు దాడిలో ఇద్దరు చనిపోయారని , వారికి పూర్తి స్థాయిలో నష్టపరిహారం ఇంకా అందలేదని అన్నారు. కాగజ్ నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన మోర్లే లక్ష్మి కుటుంబానికి ఇంకో పది లక్షలు చెల్లించాలని, అలాగే ఐదు ఎకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు.పులులకు రేడియో కాలరింగ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తే పులులను ట్రాక్ చేయడం సులభతరం అవుతుందని, మహారాష్ట్ర విధానాన్ని అనుసరించాలని సూచించారు. రాబోయే శీతాకాల అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయాలన్నీ లేవనెత్తుతామని అన్నారు.ఈ సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, పట్టణ అధ్యక్షులు సింధం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు ఈర్ల విశ్వేశ్వర్, దెబ్బటి శ్రీనివాస్, బాల్క శ్యామ్ పాల్గొన్నారు.



## లక్ష్మి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

**ఉద్యమ కెరటం,కాగజ్ నగర్ టౌన్ :**మండలంలోని గన్నారం గ్రామంలో నాలుగు రోజుల క్రితం పులి దాడిలో చనిపోయిన మోర్లే లక్ష్మి కుటుంబాన్ని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్లే లక్ష్మీ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని, కుటుంబ సభ్యులు ఎవరూ అధైర్యపడవద్దని భరోసానిచ్చారు. పరామర్శించిన వారిలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ధోతుల శ్రీనివాస్, ముక్కెర శేఖర్, రవీందర్ ఉన్నారు.

# కుష్టు వ్యాధి నివారణకు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** జిల్లా వ్యాప్తంగా కుష్ఠు వ్యాధి నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టి వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమ శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంకోలి పీహెచ్ లో ఏడవ విడత కార్యక్రమం నిర్వహించుకోవడం జరుగుతుందని సూచించారు.ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందనీ ఆన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 2 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు 14 రోజుల పాటు వరకు కొనసాగుతుందని, వైద్యాధికారులు ఆశ వర్కర్లు ఇంటింటి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి వైద్య చికిత్సలు ఇవ్వాలని, దీనికి గ్రామస్తులు సహకారం తీసుకొవాలని ఆన్నారు. ఇప్పటికే పదిమంది వ్యాధి గ్రస్తులను గుర్తించడం జరిగిందనీ, వారికి సరి అయిన మందులు వాడుతున్నారా లేదా అని మానిటరింగ్ చేయాలన్నారు. ఈ స్క్రీనింగ్ లో ఎవరైనా ఉంటే వారిని కూడా ట్రీట్మెంట్ ఇచ్చి కుష్టి వ్యాధిగ్రస్తుల జాబితాలో పేర్లు కూడా నమోదు చేయాలన్నారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి న వెంటనే రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నరేందర్, ప్రోగ్రాం ఆఫీసర్, డిప్యూటి డిఎంహెచ్ఒ , శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన హెూంగార్డుకు ఎస్పీ సన్మానం



**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** 40 ఏండ్లు పోలీసు వ్యవస్థకు సేవలందించి ఉద్యోగ విరమణ పొందించిన హెూంగార్డు ఎండీ యావర్ అలీని ఎస్పీ ఎస్పీ గౌష్ ఆలం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయంలో సన్మానించారు. హెూంగార్డు యావర్ అలీ 1984లో ఆదిలాబాద్ జిల్లా హెూంగార్డుగా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి సుదీర్ఘకాలంగా వివిధ అధికారుల వద్ద కుక్ గా విధుల నిర్వర్తించి అధికారుల ప్రశంసలను అందుకున్నారన్నారు. సర్వీస్‌లో ఎలాంటి రిమార్కులు లేకుండా విధులను నిర్వర్తించి సక్రమంగా పదవి విరమణ పొందడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌ఎన్ చంద్రశేఖర్, సిబ్బంది రమేష్, అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఎం డేవిడ్ బాధ్యతల స్వీకరణ



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా ఎం డేవిడ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ వెంకటేష్ దోత్రేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో జిల్లా అధికారులను సమన్వయం చేసుకుంటూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చే దరఖాస్తులను మండల, జిల్లా అధికారులతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజా సంక్షేమం, జిల్లా అభివృద్ధి, విధి నిర్వహణలో తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ పర్యవేక్షకులు, జిల్లా అధికారులు బదిలీపై వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. కాగా ఎం. డేవిడ్ ఇంతకు ముందు మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా విధులు నిర్వహించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చింతల మానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన బొర్కుట జగ్గయ్య తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్- టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన బండారి పీతాంబర్ తన తల్లి పేరిట ఉన్న పట్టా భూమిని ఆన్ లైన్ లో నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం రొంపల్లి గ్రామానికి చెందిన కోలం గిరిజనులు తమకు ఇండ్ల నివాస స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం రాజురా గ్రామానికి చెందిన చిలం బుచ్చయ్య తనకు రైతు రుణమాఫీ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన దావునే మనీషా తనకు ఉన్నత చదువుల కొరకు ల్యాప్ టాప్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం నాయకపు గూడ గ్రామానికి చెందిన మెంద్రపు లక్ష్మి తన భర్త పేరిట ఏదులపాడ్ గ్రామ శివారులో గల పట్టా భూమిని ఇతరులు అక్రమంగా తమ పేరిట మార్చుకున్నారని, ఇట్టి పట్టాను రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం జన్నుగూడ గ్రామానికి చెందిన ఆత్రం అనసూయబాయి తనకు ఆసరా పెన్షన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చింతల మానేపల్లి మండలం రణవల్లి గ్రామానికి చెందిన గోరె లావణ్య తాను 10వ తరగతి చదువుతున్నానని, చెవిటి, మూగ వైకల్యం కలిగి ఉన్నానని, తన సదరం ధ్రువపత్రాన్ని పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌నేతల గురుకుల బాల



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు, రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు సిర్పూర్ నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ గురుకుల పాఠశాలను సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యామ్ రావు, ముఖ్య నాయకుల బృందం సోమవారం గురుకుల బాట కార్యక్రమం నిర్వహించారు. శ్యామ్ రావ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. అదేవిధంగా పోరాడి సాధించిన తెలంగాణలో అన్ని రంగాల అభివృద్ధితో పాటు ప్రభుత్వ విద్యను మరింత బలోపేతం చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి దక్కుతుందన్నారు. గురుకుల పాఠశాలను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకులు, ఉద్యమకారులు, మండల, యూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, ఆర్ఎస్పీ అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** కాగజ్‌నగర్‌లో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓల్డ్‌కాలనీకి చెందిన ఫొటోగ్రాఫర్ జీవన్(32) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. జీవన్‌బైక్‌పై ఎన్టీఆర్‌చౌరస్తాకు వస్తుండగా, ఎదురుగా వస్తున్న ఐచర్‌వ్యాన్(ఏపీ01వై4248) ఢీకొట్టింది. కిందపడ్డ జీవన్‌తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుడి తమ్ముడు భీమనాథం సాయిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు కాగజ్ నగర్ టౌన్ సీఐ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఐచర్ వ్యాన్ ను డ్రైవర్ కావుడే రంగన్నను అదుపులోకి తీసుకున్నారు.



# రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** రోడ్డు విస్తరణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి నుండి జిల్లా కేంద్రం నిన్న ఆసిఫాబాద్ పట్టణానికి వచ్చే దారి లో తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో సోమవారం కలెక్టర్ నేషనల్ హైవే మేనేజర్ రంజన్ కుమార్, ఆర్డిఓ లోకేశ్వర్ రావు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ రోడ్డు నుండి పట్టణానికి వచ్చే దారి గుండా మూలమలుపు ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నయని తెలిపారు. మూలమలుపు వద్ద ఉన్న ఎత్తైన ప్రాంతాన్ని చదును చేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. భారత్ పెట్రోల్ పంపు సమీపంలో ఉన్న యూటర్న్ ను మూసి వేయించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. సాయిబాబా ఆలయ సమీపం నుండి నేషనల్ హైవే వరకు అప్రోచ్ రోడ్డు పై బీటీ వేయాలని సూచించారు. రోడ్డు వెడల్పు లో సమాధులు కోల్పోవుతుండడంతో వారి పేరున మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కరుణాకర్, మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, పంచాయతీరాజ్ ఈఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షిత రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
మంగళవారం
3 డిసెంబర్ 2024


# 'సన్నా'ల పేరిట దగా

- ఎంఎల్‌ఎస్ పాయింట్ ఇన్చార్జిల, జీసీసీ వసతి గృహ నిర్వాహకుల కుమ్మక్కు?
- ఉన్నతాధికారుల హెచ్చరికలు బేఖాతరు
- తీరుమారని ఆశ్రమ పాఠశాల వసతి గృహ సిబ్బంది
- నీరు గారుతున్న సర్కారు లక్ష్యం
- అడుగడుగునా రాజ్యమేలుతున్న నిర్లక్ష్యం




**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ ప్రతినిధి / కెరమెరి :** రాష్ట్రంలోని వసతి గృహాల్లో కలుషిత ఆహారంతో ఆసుపత్రి పాలైన విద్యార్థుల సంఘటనల నేపథ్యంలో రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్వయంగా, నాసిరకంగా ఆహారం పెడితే అధికారులపై సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినా వసతిగృహాల నిర్వహకుల పనితీరు మారడం లేదని తెలుస్తున్నది. కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని మోడీ గ్రామం లోని గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అధికారులు సిబ్బంది పనితీరు మార్చుకోవడం లేదు. విద్యార్థులకు ప్రభుత్వం కొత్త మెనూ ప్రకారం ఆహారం అందించాలని మెనూ చార్జీలు సైతం పెంచారు. అయినప్పటికీ మోడీ పాఠశాల వసతిగృహ నిర్వాహకులు పాత పద్ధతిలోనే నీళ్లలాంటి పప్పు, చెడిపోయిన ఆలుగడ్డలు, సన్న బియ్యం వంతుకు దొడ్డు బియ్యంతోనే ఆహారం తయారు చేస్తున్నారు. మోడీ ఆశ్రమ పాఠశాలలో 420 మంది విద్యార్థినులు ఉన్నారు. మూడు తరగతి నుండి పది తరగతి వరకు తరగతి తరగతులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కలుషిత ఆహారం వలన తీవ్ర అస్వస్థతకు గురి అయిన విద్యార్థుల వరుస సంఘటన నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ గురుకుల బాట వంటి కార్యక్రమాలు చేపడుతూ ఆశ్రమ పాఠశాలలు కస్తూర్బా పాఠశాలలు గురుకుల పాఠశాలలను సందర్శిస్తున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు ఆహారం పాఠశాలలోని మరొక దొడ్ల ,రక్షిత మంచినీరు తదితర సౌకర్యాలను పరిశీలిస్తున్నారు. కాగా ఒకవైపు అధికారులు మరోవైపు ప్రతిపక్షాలు ఈ విషయంపై పరిశీలిస్తుండగా మోడీ ఆశ్రమ పాఠశాలలో మాత్రం వసతిగృహ నిర్వాహకులు నిర్లక్ష్యంగా మెనూ ప్రకారం కాకుండా పాత పద్ధతిలోనే కేవలం నీళ్లలాంటి పప్పు దొడ్డు బియ్యంతోనే ఆహారం అందిస్తున్నారు. సన్న బియ్యంను సరఫరా చేసే చోటే మార్పిడి జరుగుతుందనీ సమాచారం. వసతి గృహ నిర్వాహకులు బియ్యం సరఫరా ఏజెన్సీ లతో బియ్యం మార్పిడి జరుగుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం. యధావిధిగానే దొడ్డు బియ్యం , నీళ్ల లాంటి పప్పుతోనే సరిపుచ్చుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని లక్షలు వేచిస్తుంది. కాని వసతిగృహాల నిర్వాహకుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుంది. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి, హాస్టల్స్ కు సన్నబియ్యం వచ్చేలా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.





## మీ సేవ ఏర్పాటు చేయండి



**ఉద్యమ కెరటం, తాండూర్:** మంచిర్యాల జిల్లా తాండూర్ గ్రామంలో మీసేవ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో పీ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్‌వీవీఆర్కే ప్రసాద్‌కు సోమవారం మాజీ ఎంపీటీసీ సిరంగి శంకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ మండలం లోని మూడు మీ సేవ కేంద్రాలు ఐ బి కేంద్రంలో ఉన్నాయన్నారు. తాండూరు గ్రామపంచయితీకి రెండు కిలో మీటర్ల దూరం లో ఉన్నాయని దీంతో తాండూర్ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజల కోరిక మేరకు ఒక మీ సేవ కేంద్రాన్ని తాండూరు గ్రామ పంచయతీకి దగ్గరలో ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ మేరకు ఎమ్మార్వో, ఎంపీడీవో, కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చినట్టు తెలిపారు.

## బెల్లంపల్లి నియోజకవర్గ మీ సేవ ఫెడరేషన్ అధ్యక్షుడుగా బోడ సతీష



**ఉద్యమ కెరటం, తాండూర్:** మంచిర్యాలలోని సున్నంబట్టివాడ లయన్స్ క్లబ్ లో తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. తెలంగాణ మీ సేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్,ప్రధాన కార్యదర్శి మొహిద్,జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, ల సమక్షంలో పలు సమస్యల పై చర్చించి అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడుగా బోడ సతీష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బోడ సతీష్ ను వారు శాలువతో సన్మానించారు.

## రేపు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**ఉద్యమ కెరటం, బెజ్జూర్ :** బెజ్జూర్ మండల కేంద్రంలో రేపు(బుధవారం) కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్‌భూమేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు సిర్పూర్ శాసనసభ్యులు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విఠల్ చెక్కులు అందిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు అందరూ హాజరు కావాలని కోరారు. లబ్ధిదారులు తమ వెంట ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం తేవాలన్నారు.

## ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం



**ఉద్యమ కెరటం, ఉట్నూర్:** ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితమని, ప్రజలు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని డిపో సూపరింటెండెంట్ రాథోడ్ శకుంతల తెలిపారు. సోమవారం ఉదయం ఆర్టీసీ సేవలపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్సులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తాయని, ప్రతి ఒక్కరూ టిక్కెట్ తీసుకొని, బస్సులో ప్రయాణించాలని సూచించారు. అనంతరం బస్సులను ఆపి ప్రయాణికులతో పాటు కండక్టర్ దగ్గర టిక్కెట్లు తనిఖీ చేస్తూ టికెట్ తీసుకొని పక్షంలో చట్టరీత్యా నేరమని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ దేవన్న, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి మహేశ్ బాసట



**ఉద్యమ కెరటం, ఉట్నూర్:** ఉట్నూర్ మండల కేంద్రంలోని శాంతి నగర్ కాలనీకి చెందిన రాపని ఎల్లయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా, ఉట్నూర్ మండల యువ నాయకులు దుర్వ మహేష్ బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. వారి ఇంటికి వెళ్లి రాపని ఎల్లయ్య చిత్రపటానికి పూలతో నివాళి అర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందచేశారు. ఈ కార్యక్రమం లో కాంబ్లె ప్రజ్ఞశీల్, భుజంగ్ రావు, స్వామి కొల్లూరి, శివ యూత్ అధ్యక్షులు ఒళ్లెపు నరేష్, గణేష్ పాల్గొన్నారు.

## రేపటి నుంచి 'శక్తి అభియాన్' సదస్సు

### కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ



**ఉద్యమ కెరటం, ఉట్నూర్ :** ఆదిలాబాద్ పట్టణంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో ఈనెల 4,5,6 తేదీల్లో శక్తి అభియాన్, ఇందిరా ఫెలోషిప్ జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్టు ఇందిరా ఫెలోషిప్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్, కాంగ్రెస్ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఆత్రం సుగుణ తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో మహిళలు అన్ని రంగాలలో ఎదగాలని, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి జాతీయ సదస్సులు మొదలుపెట్టి దేశం మొత్తం జరిగే విధంగా సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ కార్యక్రమానికి శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మ,జాతీయ కోఆర్డినేటర్ సౌజన్య,తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్, తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రతినిధులు సీతక్క, పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క,,గుమ్మడి వెన్నెల తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్పర్సన్, పలువురు ముఖ్య వక్తలు పాల్గొంటారని తెలిపారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యతా పాటించాలి

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు, మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంఈవో భూమారెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులు, ఆయా పాఠాశాలల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులను ఉద్దేశించి మండల విద్యాధికారి భూమరెడ్డి సూచనలు పాటించవలసిన నిమయాలను ద్రుష్టిలో పెట్టుకొని మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. అలాగే వంట చేసే సమయాల్లో పాటించాల్సిన జాగ్రత్తలు,పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయులు, మండల మిస్ అనిల్, సిఆర్పి లు రవీందర్, వినోద్, సురేందర్ పాల్గొన్నారు.





## బీసీ భవనానికి స్థలం కేటాయించండి

### బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రమేష్

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** బీసీ సంఘం భవనం కోసం జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే ను సోమవారం బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ కోరారు. సోమవారం కలెక్టరేట్లో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఇందుకు సంబంధించిన నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని కోరారు. గురుకులాలకు సొంత భావనాలు నిర్మించి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, బీసీలకు ఫీజుల విషయంలో ర్యాంకుల విధానాన్ని ఎత్తివేసి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలని తెలిపారు. విద్యా వైద్యాన్ని జాతీయం చేసి ఉచితంగా అందించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతున్నారని మరణాలపై నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం నూతనంగా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డేవిడ్ ను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల జక్కయ్య , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లాహు కుమార్ , రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, మాలి సంఘం జిల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గాడి తప్పిన విద్యా వ్యవస్థ

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** కాంగ్రెస్ పాలనలో విద్యా వ్యవస్థ గాడి తప్పిందని బీఆర్ఎస్వీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ ఆరోపించారు. బీఆర్ఎస్వీ జిల్లా కోర్డినేటర్ బుట్టి శివ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఫరీద్ ఆధ్వర్యంలో గురుకుల పోరుబాటలో భాగంగా సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలో గురుకుల పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మైనార్టీ విద్యార్థులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైన హెల్ప్‌లైన్ నెంబర్‌ను 8522044336, సంప్రదించాలని కోరారు. మైనార్టీ, బీసీ గురుకులాలను సందర్శించే సమయంలో పోలీసులు వచ్చి నాయకులను అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కృష్ణ రెడ్డి, దేవపూర్ మాజీ సర్పంచ్ అబ్దుల్లా, ఆదిలాబాద్ బీఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జ్ వాగ్మరే ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ సర్వేడే రమేష్, బీఆర్ఎస్ యువజన నాయకులు మైలు మహేష్, పాండ్ రంగ్, తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY


# జీసీసీ సరుకులు పక్కదారి?



**కట్టు కథలు చెబుతున్న జీసీసీ అధికారి**

- రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో కాలం చెల్లినవి అంటూ పిట్ట కథలు
- విచారణకు జాప్యం కారణమేంటి?




**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్/కాగజ్‌నగర్ టౌన్ :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన కో-ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి ఆశ్రమ పాఠశాలలకు సరఫరా కావాల్సిన నిత్యావసర సరుకు లు పక్కదారి పడుతున్నాయి. ఆదివారం సాయంత్రం కాగజ్‌నగర్ మండలం డాడానగర్ వద్ద జీసీసీ సరుకుల వ్యాన్ ప్రైవేట్ వ్యక్తుల ఇంటి వద్ద దింపుతుండగా, స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు జీసీసీ నిత్యావసర సరుకుల రవాణా చేస్తున్న వ్యాన్ ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగజ్ నగర్ వన్ టౌన్ పోలీ సులు తహసీల్దార్‌కు సమాచారం అందించారు. కానీ, సోమవారం తహసిల్దార్ పోలీసులు దీనిపై ఎటువంటి విచారణ నిర్వహించలేదు. ఈ విషయమై తహసిల్దార్ కిరణ్ ను వివరణ కోరగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఉండడంతో పంచనామా నిర్వహించలేకపో యామని, సరుకులకు సంబంధించిన విషయమై జీసీసీ మేనేజర్ ను సమాచారం కోరగా, ఆ వాహనంలో ఆసిఫాబాద్ గోడౌన్ కు సంబంధించిన కాలం చెల్లిన నిత్యావసర వస్తువులు పారవేయడానికి తరలిస్తున్నామని తెలిపారన్నారు.

### రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడంతో కథలు..

జీసీసీకి సంబంధించిన నిత్యావసర సరుకులు ప్రైవేట్ వ్యక్తుల ఇంటి వద్ద వ్యాన్‌లో నుండి దింపుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపో వడంతో జీసీసీ అధికారులు కాలం చెల్లిన సరుకులంటూ కట్టుకథలు అల్లుతున్నారు. ఈ విషయంపై జీసీసీ మేనేజర్ ను వివరణ కోరగా, ఆసిఫాబాద్ గోడౌన్‌లో కాలం చెల్లిన నిత్యావసర వస్తువులు అని సమాధానం ఇచ్చారు. ఆసిఫాబాద్ గోడౌన్‌లోని సరుకులను కాగజ్‌నగర్ డాడానగర్‌లోని ప్రైవేటు వ్యక్తుల ఇంటికి తీసుకెళ్లాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించగా, సమాధానం ఇవ్వలేదు. సరుకులు దొరికిపోవడంతో అధికారులంతా కలిసి కట్టు కథలు చెప్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆసిఫాబాద్ జీసీసీ గోడౌన్ లోని కాలం చెల్లిన వస్తువులను కాగజ్ నగర్ కు తీసుకు వెళ్లాల్సిన అవసరం ఏమిటని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కాగా, గత కొంతకాలంగా ఆశ్రమ పాఠశాలలకు సరఫరా చేయాల్సిన వస్తువులను వారికి ఇవ్వాల్సిన సరుకులు సరఫరా చేయకుండా వసతిగృహాల నిర్వాహకులతో కుమ్మక్కై తక్కువగా సరఫరా చేస్తూ అక్రమంగా అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణాలు వెలువడుతు న్నాయి. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపితే జీసీసీ, ఆశ్రమ పాఠశాలల నిర్వాహకుల అవినీతి బాగోతం బహిర్గతమయ్యే అవకా శం ఉన్నదని విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







## సత్వరమే పరిష్కరించాలి

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్:** వివిధ సమస్యలపై ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా వివిధ మండలాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సందర్భంగా 70 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, ఆర్డిఒ వినోద్ కుమార్, జిల్లా అధికారులు, రెవెన్యు విభాగం,తదితరులు పాల్గొన్నారు.

## పశువుల వ్యాన్‌పట్టివేత



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :** మహారాష్ట్ర నుండి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా పశు వులను తరలిస్తున్న వ్యాన్ ను టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్‌సీఐ రాణాప్రతాప్ వివరాల ప్రకారం.. మహారాష్ట్ర నుంచి బొలేరో వాహనంలో పశువులను అక్రమంగా తరలిస్తున్న పక్కా సమాచారం మేరకు సోమవారం తెల్లవారుజామున వంజరి గ్రామం వద్ద తనిఖీలు చేస్తున్న క్రమంలో బోలేరో మాక్స్(టీఎస్12టీ 15151)లో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను పట్టుకున్నారన్నారు. అందులో ఉన్న నలుగురి వ్యక్తులను పట్టుకొని, కాగజ్‌నగర్‌రురాల్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించి, వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకటేష్, పీసి రమేష్, మధు సిబ్బంది పాల్గొన్నారు.




## సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతిని జయప్రదం చేయండి

**సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్**

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్ :** డిసెంబర్ 8 వ తేదీన ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోయే గాండ్ల తెలికుల ఆరాధ్యదైవం,భక్త తుకారాం అభంగాల రచయిత సంత్ శిరోమణి శ్రీ సంతాజీ జగన్నాడే మహారాజ్ 400 వ జయంతి వేడుకలు జయప్రదం చేయాలని సింగల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం సహకార సంఘం కార్యాలయంలో సంతాజీ జగన్నాడే మహారాజ్ జయంతి కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ నారా ఆశన్న ,మాజీ ఎంపిటిసి మల్లేష్, మాజీ సర్పంచ్లు భీమేష్, శ్రీనివాస్, కిష్టయ్య, తుకారాం, అఖిల గాండ్ల తెలికుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు హీవ్రే సందీప్, ఎం ఎం హెల్ప్ లైన్ ఫౌండేషన్ అధ్యక్షుడు, బిఆర్ఎస్ నాయకులు ఎండీ అహ్మద్, తేలి కుల సంఘ నాయకులు తపసే శ్రీనివాస్, ఆకాష్, మురళీకృష్ణ, సంతోష్, పోచన్న, ఆనంద్ రావు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మరింత చేరువలో వైద్య సేవలు

### కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ ప్రతినిధి:** జిల్లా ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 1 నర్సింగ్ కళాశాల, 1 పారామెడికల్ కళాశాల, 1 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్ లను ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్ లోని బుద్ధపూర్ణిమ రోడ్డు వద్ద రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 108 నూతన అంబులెన్స్ లను జెండా ఊపి ప్రారంభించడంతో పాటు రాష్ట్రంలో 16 నర్సింగ్ కళాశాలలు, 28 పారామెడికల్ కళాశాలలు, 33 జిల్లాలలో జిల్లాకు ఒకటి చొప్పున మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టియన్ జడ్ చంగ్తు, ఇతర ప్రముఖులతో కలిసి పర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆడిటోరియంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా జిల్లాలో 1 నర్సింగ్, 1 పారామెడికల్ కళాశాలలు, 1 ట్రాన్స్ జెండర్స్ క్లినిక్ లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. జిల్లా వైద్య కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కళాశాల, పారా మెడికల్ కళాశాల ద్వారా వివిధ కోర్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ కోర్సుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కోర్సుల ద్వారా ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని, విద్యార్థులు కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రజలకు అందించే సేవలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, పారామెడికల్, నర్సింగ్ కళాశాలల ప్రిన్సిపాల్ లు పద్మలత, లత, విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనోవికాస్ పాఠశాలలో ఆటల పోటీలు

**ఉద్యమ కెరటం, మందమర్రి:** మందమర్రి సింగరేణి హై స్కూల్ ప్రాంగణంలో సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సింగరేణి మనోవికాస్ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీ నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమంలో హాజరైన డివైపి ఎం ఎం.డి. ఆసిఫ్, క్రీడల గౌరవ కార్యదర్శి కార్తీక్, సురేఖ లు జెండా ఊపి క్రీడలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడల్లో పాల్గొని తమ సత్తా చాటారు. గెలిచిన విజేతలకు ఈనెల 3న బహుమతులు ఉపకరిస్తారని సింగరేణి మనోవికాస్ పాఠశాల సిబ్బంది పేర్కొంది.





## విజయోత్సవ ఆటల పోటీలు

**ఉద్యమ కెరటం, ఉట్నూర్:** ఉట్నూర్ మండల కేంద్రం లోని జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ప్రధాన ఉపాధ్యాయుడు జాదవ్ రమేష్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పిడి రమేష్, ఉపాధ్యాయులు ఉపేందర్, యాదవ్,రాజ్ కుమార్ ఆత్మరామ్,కృష్ణ నిరుప్ కుమార్ పాల్గొన్నారు.



## మీసేవ ఫెడరేషన్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**ఉద్యమ కెరటం, మందమర్రి:** మంచిర్యాల పట్టణంలోని సున్నంబటివాడ లయన్స్ క్లబ్ లో ఆదివారం తెలంగాణ మీసేవ ఫెడరేషన్ జిల్లా సర్వసభ సమావేశం జరిగింది. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు బైర శంకర్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ మోహిత్ లు పాల్గొన్నారు. అనంతరం వీరి ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది జిల్లా నూతన అధ్యక్షుడిగా మందమర్రి వాసి కొత్తపల్లి సత్యనారాయణ ఎంపిక కాగా అంకం వాసు ప్రధాన కార్యదర్శిగా జాడి జనార్ధన్ గుండం పవన్ కుమార్ బైరి సత్యనారాయణ కొత్త వడ్ల ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా చిలుకమారి కేశవులు కోశాధికారిగా కొంపల్లి సతీష్ మీడియా కన్వీనర్ గా నియమితులయ్యారు. బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూరు నియోజకవర్గం లో కమిటీ అధ్యక్షులుగా మద్దెల చేరాలు, యాదవ్ బోడ సతీష్, మోరే సంపత్ లను ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన మీసేవ సభ్యులు వారిని అభినందిస్తూ మద్దతు పలికారు.



ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
మంగళవారం
3 డిసెంబర్ 2024




అతనితో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నాం

జస్‌ప్రీత్ బుమ్రాపై ట్రావిస్ హెడ్ ప్రశంసల జల్లు

# అత్యంత గొప్ప బౌలర్‌గా బుమ్రా ఎదుగుతున్నాడు

పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో టీమిండియా చేతిలో ఆస్ట్రేలియా 295 పరుగుల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే భారత్‌తో పాటు ఆసీస్‌కు ఈ సిరీస్ ఎంతో కీలకం. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియాను 150 పరుగులకే ఆలౌట్ చేసినప్పటికీ.. భారత బౌలర్ల ముందు తమ బ్యాటర్లు నిలవలేక మ్యాచ్‌పై ఆస్ట్రేలియా పట్టు చేజార్చుకుంది. ఇక రెండో ఇన్నింగ్స్‌లో యశస్వీ జైస్వాల్, విరాట్ కోహ్లి సెంచరీలు బాదడంలో బౌలర్లు నిస్సహాయంగా కనిపించారు. అనంతరం కొండంత లక్ష్యాన్ని ఛేదించలేక బ్యాటర్లు చతికిలపడ్డారు. ఈ నేపథ్యంలో అడిలైడ్ వేదికగా జరిగే రెండో టెస్టులో విజయం సాధించి అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఆధిక్యాన్ని సమం చేయాలని ఆస్ట్రేలియా ఉవ్విళూరుతోంది. డిసెంబర్ 6 నుంచి పింక్ బాల్‌తో జరగనున్న ఈ డే/నైట్ టెస్టు భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు మొదలవుతుంది. ఈ నేపథ్యంలో అడిలైడ్ లోకల్ బాయ్ ట్రావిస్ హెడ్ మాట్లాడుతూ... జస్‌ప్రీత్ బుమ్రాపై ప్రశంసల జల్లు కురిపించాడు. "అత్యంత గొప్ప బౌలర్‌గా బుమ్రా ఎదుగుతున్నాడు. అతనితో వచ్చే సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధమవుతున్నాం. అతనికి వ్యతిరేకంగా ఆడటం గొప్ప విషయం. వెనక్కి తిరిగి చూసి..కెరీర్‌లో బుమ్రాను ఎదుర్కొన్నామని మనవళ్లతో చెప్పడం ఎంతో బాగుంటుంది. మరికొన్ని సార్లు మాత్రమే అతన్ని సవాల్‌గా ఎదుర్కోవాలని ఆశిస్తున్నా" అని ట్రావిస్ హెడ్ పేర్కొన్నాడు. గాయం కారణంగా హేజిల్‌వుడ్ దూరమవ్వడం తమ జట్టుకు ప్రతికూలాంశమని ట్రావిస్ హెడ్ అన్నాడు. పక్కటెముకుల గాయం కారణంగా రెండో టెస్టుకు హేజిల్‌వుడ్ దూరమైన విషయం తెలిసిందే. పెర్త్ టెస్టులో ట్రావిస్ హెడ్ మినహా మిగిలిన బ్యాటర్లు ఎవరూ సత్తాచాటలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో హెడ్ 101 బంతుల్లో 89 పరుగులు చేశాడు. కాగా, బుమ్రా తొలి ఇన్నింగ్స్‌లో అయిదు, సెకండ్ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లు తీశాడు.

## భారత టెస్టు జట్టు భవిష్యత్తు సారథి బుమ్రా : పుజారా

భారత టెస్టు జట్టు భవిష్యత్తు సారథి స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా అని సీనియర్ బ్యాటర్ ఛెతేశ్వర్ పుజారా అన్నాడు. సుదీర్ఘ కాలం భారత జట్టును బుమ్రా నడిపిస్తాడని తెలిపాడు. బుమ్రా జట్టు మనిషి అని, తన ప్రదర్శన గురించి కాకుండా జట్టు లాభం గురించి ఆలోచిస్తాడని పేర్కొన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టుకు వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ దూరమవ్వడంతో, టీమిండియాను బుమ్రా గొప్పగా నడిపించిన విషయం తెలిసిందే. న్యూజిలాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన అనంతరం తీవ్ర ఒత్తిడిలో బరిలోకి దిగిన భారత్‌ను బుమ్రా నడిపించిన తీరుపై ప్రశంసలు వచ్చాయి. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో ఆస్ట్రేలియాపై టీమిండియా 295 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను తప్పక గెలవాల్సిన పరిస్థితిలో ఆరంభ పోరులో ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటింది. "బుమ్రా సుదీర్ఘ కాలం భారత కెప్టెన్‌గా ఉంటాడనడంలో ఎలాంటి సందేహం లేదు. సొంతగడ్డపై కఠిన సిరీస్ (న్యూజిలాండ్)ను ఎదుర్కొన్న అనంతరం, ఆస్ట్రేలియాలో తొలి టెస్టు ఆడిన విధానం అసాధారణం. బుమ్రాకు జట్టును నడిపించే సామర్థ్యం ఉంది. అతను టీమ్ మ్యాన్. అతన్ని చూడిండి.. తన గురించి మాత్రమే ఎప్పుడు మాట్లడడు. జట్టు గురించి, ఇతర ఆటగాళ్ల గురించే మాట్లాడతాడు" "కొన్ని సందర్భాల్లో ఆటగాళ్లకు సలహాలు అవసరం ఉండవు. దానిని బుమ్రా అంగీకరిస్తాడు. ఇక అనుభవజ్ఞులు ఉన్నప్పుడు అతను మౌనంగా ఉంటాడు. అతను మంచి కెప్టెన్ అనడానికి ఇదే సంకేతం. అతను కిందిస్థాయి నుంచి పైకి వచ్చాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లతో సరదాగా ఉంటాడు. సాయం చేయడానికి ఆతృతగా ఉంటాడు. అతను ఎంతో మంచి వ్యక్తి. క్రికెట్ అవతల కూడా అతని వ్యక్తిత్వం వినయంగానే ఉంటుంది" అని పుజారా పేర్కొన్నాడు. కాగా, బుమ్రా నుంచి రోహిత్ టీమిండియా సారథి బాధ్యతలు తిరిగి అందుకున్నాడు. అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో రెండో టెస్టు నుంచి జట్టును నడిపించనున్నాడు. అడిలైడ్ వేదికగా డిసెంబర్ 6 నుంచి రెండో టెస్టు జరగనుంది. ఈ డే/నైట్ మ్యాచ్ భారత కాలమాన ప్రకారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుంది.



# కేకేఆర్ కెప్టెన్సీ రేసులో రహానె ముందంజ

### ఢిల్లీ కెప్టెన్సీ రేసు నుంచి కేఎల్ రాహుల్ ఔట్..?

ఐపీఎల్ సీజన్లలో కెప్టెన్ల కోసం చాలా జట్లు గందరగోళానికి గురవుతున్నాయి. ఇప్పుడు కోల్‌కతా నైట్ రైడర్స్ కూడా అదే సమస్యను ఎదుర్కొంటోంది. గత సీజన్ వరకు జట్టుకు నాయకత్వం వహించిన శ్రేయస్ అయ్యర్‌ను జట్టును తప్పించి, కొత్త కొత్త కెప్టెన్ కోసం అన్వేషిస్తోంది. వేలంలో కోల్‌కతా యాజమాన్యం వెంకటేశ్ అయ్యర్‌ను భారీ మొత్తమైన రూ.23.75 కోట్లకు కొనుగోలు చేయగా, అజింక్య రహానేను రూ.1.5 కోట్ల బేస్ ప్రైజ్‌తో సొంతం చేసుకుంది. తొలుత కెప్టెన్సీ బాధ్యతలు వెంకటేశ్ అయ్యర్‌కు అప్పగిస్తారని భావించినా, అనుభవం ఉన్న రహానె వైపు ఫ్రాంచైజీ మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. టీమిండియాకు పలు సార్లు నాయకత్వం వహించిన రహానె, తన నైపుణ్యాన్ని ఇప్పటికే నిరూపించాడు. ప్రస్తుతం రంజీ ట్రోఫీలో ముంబయి జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. అతని అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని, రహానెకు కెప్టెన్సీ బాధ్యతలను అప్పగించేందుకు కోల్‌కతా 90 శాతం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. వెంకటేశ్ అయ్యర్ కూడా కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాడు. అయితే అతడిని వైస్ కెప్టెన్‌గా ఉంచి, రహానెకు పూర్తిస్థాయి నాయకత్వం అప్పగించాలనే ఆలోచనలో కేకేఆర్ యాజమాన్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఒక మీడియా కథనం ప్రకారం రహానెను కెప్టెన్సీకి ఎంపిక చేయడం కోసం ప్రత్యేకంగా వేలంలో కొనుగోలు చేసినట్లు ఫ్రాంచైజీ వెల్లడించింది. జట్టులో ఆటగాళ్లకు మార్గనిర్దేశం చేయడంలో రహానే అనుభవం కీలకంగా మారనుంది. మరి కేకేఆర్ ఈ కీలక నిర్ణయాన్ని అధికారికంగా ఎప్పుడు ప్రకటిస్తుందో వేచి చూడాల్సి ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 మెగా వేలం తర్వాత, ఇప్పుడు చాలా జట్ల ముందు ఉన్న అతిపెద్ద సవాలు ఏంటంటే.. తమ జట్టుకు కెప్టెన్‌గా ఎవరిని చేయాలి? అంటూ వినిపిస్తోన్న ప్రశ్నలు. ఈ క్రమంలో ప్రస్తుతం కెప్టెన్ కోసం వెతుకుతున్న జట్లను ఓసారి పరిశీలిస్తే.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, లక్నో సూపర్ జెయింట్స్ ముందున్నాయి. మిగతా జట్లైనా సన్‌రైజర్స్ హైదరాబాద్ (పాట్ కమిన్స్), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్), గుజరాత్ టైటాన్స్ (శుభ్‌మన్ గిల్), ముంబై ఇండియన్స్ (హార్దిక్ పాండ్యా), రాజస్థాన్ రాయల్స్ (సంజూ శాంసన్) జట్లకు మాత్రమే కెప్టెన్లు ఉన్నారు. ఇక ఢిల్లీ క్యాపిట్స్ విషయానికి వస్తే.. జట్టులో కేఎల్ రాహుల్, ఫాఫ్ డు ప్లెసిస్ కెప్టెన్సీ మెటీరియల్‌తో సిద్ధంగా ఉన్నారు. అక్షర్ పటేల్ కూడా కెప్టెన్సీకి పోటీదారుగా నిలిచాడు. అయితే, ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్సీపై ఇప్పటి వరకు ఉత్కంఠ నెలకొంది. అక్షర్ పటేల్ (16.50 కోట్లు), కుల్దీప్ యాదవ్ (13.25 కోట్లు), ట్రిస్టన్ స్టబ్స్ (10 కోట్లు), అభిషేక్ పోరెల్ (4 కోట్లు)లను ఢిల్లీ క్యాపిటల్స్ తన వద్ద ఉంచుకుంది. ఐపీఎల్ వేలంలో ఢిల్లీ జట్టు కేఎల్ రాహుల్‌ను రూ.14 కోట్లకు కొనుగోలు చేసింది.

# షమీకి బీసీసీఐ కండీషన్స్!



ఆస్ట్రేలియాలో జరుగుతున్న బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఆడాలని ఉవ్విలూరుతున్న భారత పేసర్ మహ్మద్ షమీకి బీసీసీఐ బిగ్ షాక్ ఇచ్చింది. ఇటీవలే గాయం నుంచి కోలుకున్న షమీ.. రెండో టెస్టు నాటికి ఆసీస్‌లో అడుగుపెట్టబోతున్నాడంటూ వార్తలొచ్చాయి. అయితే దీనిపై తాజాగా స్పందించిన బీసీసీఐ ఇప్పుడే షమీని ఆసీస్ పంపించట్లేదని తెలిపింది. కానీ షమీ వెళ్లేందుకు సిద్ధంగా ఉంటే.. తాము పెట్టిన రెండు కండీషన్లను పూర్తి చేస్తేనే పంపిస్తామని, ఇందుకు డెడ్‌లైన్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు 'షమీని వైద్య బృందం పరిశీలిస్తోంది. అతను బౌలింగ్ తీరును గమనిస్తోంది. రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ ట్రోఫీ మ్యాచుల్లో షమీ బౌలింగ్‌పై ఫోకస్ చేశాం. మెడికల్ టీమ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తేనే షమీ ఫ్లైట్ ఎక్కే ఛాన్స్ ఉంది. టీ20ల్లో 4 ఓవర్ల ఆధారంగా అతడి ఫిట్‌నెస్‌పై నిర్ణయం తీసుకోలేం' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఇక షమీని జట్టులోకి డైరెక్ట్‌గా తీసుకోవాలంటే రెండు టెస్టులు పాస్ కావాలి. డిసెంబర్ రెండో వారంలోపే పూర్తి చేయాలి. డిసెంబర్ 14 వరకు బరువు తగ్గాలి. పూర్తి ఫిట్‌నెస్ సాధించాలి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ దగ్గరలో ఉన్నందున అతనిపై ఒత్తిడి పడకుండా చూడాలని భావిస్తున్నామని తెలిపారు. ఇక రంజీ ట్రోఫీ, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో షమీ మెరుగైన ప్రదర్శన చేశాడు.

# కిందపడి మరీ సిక్సర్ బాదిన పూరన్



టీ20ల్లో అత్యంత ప్రమాదకర బ్యాటర్లలో వెస్టిండీస్ విధ్వంసకర బ్యాటర్ నికోలస్ పూరన్ ఒకరు. ఈ ఎడమ చేతి వాటం బ్యాటర్‌కు సునాయాసంగా సిక్సర్లు సాధించే సామర్థ్యం సొంతం. ఇప్పటికే యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ పలు రికార్డులు బ్రేక్ చేశాడు. అయితే అబుదాబి టీ10 లీగ్‌లో ఓ బంతిని పూరన్ వినూత్నంగా స్టాండ్స్‌కు తరలించాడు. తన శైలికి విరుద్ధంగా టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ తరహాలో స్కూప్ షాట్‌తో సిక్సర్ బాదాడు. అబుదాబి లీగ్‌లో దక్కన్ గ్లాడియేటర్స్ తరఫున ఆడుతున్న పూరన్.. మోరిస్విల్లే సాంప్ ఆర్మీతో జరిగిన క్వాలిఫయిర్–1లో 33 బంతుల్లో 72 పరుగులు సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. 4 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. అయితే అవుట్‌సైట్ ఆఫ్ స్టంప్ మీదుగా మహ్మద్ జహీద్ వేసిన ఫుల్ టాస్‌ను పూరన్ కిందపడి మరీ ఫైన్ లెగ్ మీదుగా సిక్సర్ బాదడం విశేషం. పంత్ కూడా కింద పడుతూ బంతిని బౌండరీలకు తరలిస్తుంటాడు. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగన తొలి టెస్టులోనూ పంత్ ఇదే తరహాలో సిక్సర్ బాదాడు. ప్యాట్ కమిన్స్ ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ వైపుగా వేసిన బంతిని పంత్.. డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్ మీదుగా స్కూప్ షాట్‌తో సిక్సర్ సాధించాడు. ఈ క్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. కాగా, ఈ ఇద్దరు హిట్టర్లు ఐపీఎల్‌లో ఒకే జట్టుకు ఆడనుండటం విశేషం. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున బరిలోకి దిగనున్నారు. పంత్ కోసం లక్నో ఫ్రాంచైజీ రూ.27 కోట్లు వెచ్చించి సొంతం చేసుకుంది. ఐపీఎల్ వేలం చరిత్రలో అత్యంత గరిష్ట ధర పలికిన ప్లేయర్‌గా పంత్ నిలిచాడు. మరోవైపు పూరన్ కోసం రూ.21 కోట్లు వెచ్చించి లక్నో రిటైన్ చేసుకుంది.



# సెంచరీతో దుమ్మురేపిన మహ్మద్ అమన్

షార్జా క్రికెట్ స్టేడియం క్రికెట్ స్టేడియంలో అండర్–19 ఆసియా కప్ 2024 ఎనిమిదో మ్యాచ్‌లో టీమిండియా జపాన్‌తో తలపడుతోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు మహ్మద్ అమన్ అజేయ సెంచరీతో నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 339 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో అమన్‌తో పాటు వసైకర్ ఆయుష్ మ్యాత్రే, కేపీ కార్తికే అర్ధ సెంచరీలు చేశారు. అతనితో పాటు జట్టులోని ఇతర బ్యాట్స్‌మెన్‌ల సహకారంతో జట్టు స్కోరు 300 దాటింది. ఈ మ్యాచ్‌లో జపాన్ టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తదనుగుణంగా ఆయుష్ మ్త్రే, వైభవ్ సూర్యవంశీ మరోసారి టీమ్ ఇండియాకు ఓపెనర్లుగా నిలిచారు. పాకిస్థాన్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో శుభారంభం అందించడంలో విఫలమైన ఈ జోడీ జపాన్‌పై తొలి వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. కానీ, వైభవ్ సూర్యవంశీ శుభారంభాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. పాకిస్థాన్‌పై సింగిల్‌తో పెవిలియన్ చేరిన వైభవ్ సూర్యవంశీ జపాన్‌పై 23 పరుగులు చేశాడు. ఆయుష్ మ్హాత్రే కూడా 54 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అయితే, అతను కొన్ని ఓవర్ల తర్వాత తన వికెట్‌ను కోల్పోయాడు. మూడో స్థానంలో వచ్చిన ఆంద్రీ సిద్ధార్థ్ 35 పరుగుల వద్ద పెవిలియన్ చేరగా, కేపీ కార్తికేయ 49 బంతుల్లో 57 పరుగులు చేశాడు. ఈ క్రమంలో దిగిన నిఖిల్ కుమార్ 17 బంతుల్లో 12 పరుగులు చేశాడు. ఒక దశలో భారత్ 46 ఓవర్లు ముగిసే సరికి 6 వికెట్ల నష్టానికి 289 పరుగులు చేసింది. ఆ తర్వాత హార్దిక్ రాజ్, మహ్మద్ అమన్ చివరి 4 ఓవర్లలో 50 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివరగా, మహ్మద్ అమన్ 118 బంతుల్లో 7 ఫోర్లతో అజేయంగా 122 పరుగులు చేయగా, హార్దిక్ రాజ్ 12 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సర్లతో 25 పరుగులు చేశాడు. జపాన్ తరఫున కీఫర్ యమమోటో–లేక్, హ్యూగో కెల్లీ చెరో 2 వికెట్లు తీయగా, ఆరవ్ తివారీ, చార్లెస్ హింజ్‌లు తలో వికెట్ తీశారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY





## రాజమౌళి.. మహేష్‌బాబు బిజీ..బిజీ : నమ్రత

హాలీవుడ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ 'ముఫాసా- ది లయన్ కింగ్'. 2019లో వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ది లయన్ కింగ్' సినిమాకు ఈ చిత్రం ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా ఇంగ్లిష్, హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది. అయితే ఈ సినిమాకు తెలుగు వెర్షన్‌లో అగ్ర హీరో మహేశ్‌బాబు వాయిస్ ఓవర్ ఇస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ప్రధాన పాత్ర అయిన 'ముఫాసా'కి బాలీవుడ్‌లో షారుఖ్ ఖాన్ వాయిస్ ఓవర్ ఇవ్వగా.. తెలుగులో మహేశ్ తన గాత్రాన్ని అందించారు. అయితే ఈ మూవీ విడుదల తేదీ దగ్గరపడటంతో ప్రమోషన్స్‌లో భాగంగా సినిమా పోస్టర్‌ని ఆదివారం హైదరాబాద్‌లో లాంచ్ చేశారు. ఇక ఈ వేడుకకు మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నమ్రత మాట్లాడుతూ.. మహేశ్ ప్రస్తుతం రాజమౌళి సినిమాతో బిజీగా ఉన్నాడు. అందుకే ఈ వేడుకకు రాలేకపోయాడని తెలిపారు.





## నేనేం ఐటమ్ గర్ల్‌ను కాదు.. : తమన్నా

రజనీకాంత్ 'జైలర్'లో 'వా.. కావాలయ్యా.. దా.. దా..' అంటూ ఐటమ్ నంబర్లో చెలరేగిపోయింది తమన్నా. ఆ సినిమాలో ఆమె చేసింది చిన్న పాత్రే అయినా.. ఆ పాట, అందులో తమన్నా నాట్యాభినయం కొన్ని నెలలపాటు సోషల్ మీడియాను కుదిపేశాయనే చెప్పాలి. రీసెంట్‌గా 'స్త్రీ 2'లో కూడా ఓ చిన్న పాత్ర చేశారు తమన్నా. అందులో కూడా 'ఆజ్ కీ రాత్..' పాటలో సందడి చేశారు. ఆ సినిమా ఏకంగా 900కోట్ల క్లబ్‌లో చేరింది. దాంతో 'తమన్నా ఐటమ్ సాంగ్ చేస్తే సినిమా హిట్' అనే సెంటిమెంట్ మొదలైంది. మామూలుగానే సినిమావాళ్లకు సెంటిమెంట్లు ఎక్కువ. అందుకే.. దర్శక, నిర్మాతలంతా ఐటమ్ సాంగ్స్ చేయమంటూ తమన్నా ఇంటిముందు క్యూ కడుతున్నారట. దాంతో తమన్నా అసహనం వ్యక్తం చేశారు. రీసెంట్‌గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ 'నేను చేసిన పాటలు ఆ సినిమాల సక్సెస్‌లకు హెల్ప్ అవ్వడం ఆనందంగానే ఉంది. అందుకని, వం-సగా ఐటమ్ నంబర్లే చేయమంటే ఎలా? 'జైలర్' రజనీసార్ సినిమా అవ్వడంతో ఇష్టంతో చేశా. 'స్త్రీ2' డైరెక్టర్ అమర్ కౌశిక్ నాకు మంచి ఫ్రెండ్. తను అడగ్గానే కాదనలేక చేశా. అంతేతప్ప అదేపనిగా ఈ తరహా పాటలు చేయడానికి నేనేం ఐటమ్ గర్ల్‌ని కాదు..' అంటూ అసహనం వ్యక్తం చేసింది తమన్నా భాటియా.

## అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే శ్రీలీల సందడి

టాలీవుడ్ హీరో బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న పాపులర్ టాక్ షో అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే. సీజన్ 4లో ప్రతీ ఎపిసోడ్‌కు ఎంటర్‌టైన్ మెంట్ డోస్ పెంచుతూ వెళ్తున్నాడు. ఇప్పటివకే పలువురు సెలబ్రిటీలు సందడి చేయగా.. తాజాగా శ్రీలీల, నవీన్ పొలిశెట్టితో కొత్త ఎపిసోడ్ చేసింది బాలకృష్ణ టీం. ఎపిసోడ్ 6 ప్రోమోను విడుదల చేశారు. మీరు ఎమ్మెల్యే..నేను ఎమ్మెల్యే.. మీరు మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ.. నేను మెంబర్ ఆఫ్ లాస్ట్ బెంచ్ అసోసియేషన్.. అంటూ ఫన్ టైమింగ్ కామెడీతో షురూ అయింది ప్రోమో. రియల్ లైఫ్‌లో చిట్టీ దొరికిందా..? అని నవీన్ పొలిశెట్టి అడిగాడు బాలకృష్ణ. డేట్‌కు వెళ్దామన్నామనుకో ఏ యాక్టర్‌ను తీసుకొని వెళ్తామని అడిగితే.. మనం ఇప్పటికే డేట్‌లో ఉన్నామంటున్నాడు నవీన్ పొలిశెట్టి. బాలయ్యతో శ్రీలీల, నవీన్ పొలిశెట్టి సరదా చిట్‌చాట్, ఆటపాటతో సాగుతున్న సీజన్ 4 ఎపిసోడ్ 6 ప్రోమో నెట్టింట వైరల్ అవుతోంది. ఫుల్ ఎపిసోడ్ డిసెంబర్ 6న విడుదల కానుంది. ఇప్పటికే ఈ షోలో ఏపీ సీఎం నారాచంద్రబాబునాయుడు, మాలీవుడ్ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, కోలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ సందడి చేశారని తెలిసిందే.

## ఎప్పుడూ టచ్ చేయని జానర్‌తో వరుణ్‌తేజ్



మెగా హీరో వరుణ్ తేజ్‌కి ఈ మధ్య అసలు కలిసి రావాట్లేదన్న విషయం తెలిసిందే. అప్పుడెప్పుడో ఫిదా, తొలిప్రేమ సినిమాలతో సాలిడ్ హిట్లు అందుకున్న ఈ కుర్ర హీరో కెరీర్ గ్రాఫ్ సడన్‌గా పడిపోయింది. ఆపరేషన్ వాలంటైన్, గాండీవ ధారి అర్జున, గని, సినిమాలతో వరుస డిజాస్టర్‌లను అందుకున్నాడు. ఇప్పుడు మట్కా సినిమాతో తాజాగా మరో డిజాస్టర్‌ను ఖాతాలో వేసుకున్నాడు. ఈ సినిమా ఎంతటి పరజయం అందుకుంది అంటూ కనీసం పెట్టిన బడ్జెట్ కూడా రాకపోవడం విశేషం. ఇదిలావుంటే వరుణ్ తేజ్ ప్రస్తుతం యాక్షన్ సినిమాలను పక్కనపెట్టి కొత్త జానర్‌లో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ రాజా సినిమాలతో సూపర్ హిట్లు అందుకున్న దర్శకుడు మేర్లపాక గాంధీతో వరుణ్ తేజ్ తన తదుపరి ప్రాజెక్ట్‌ను చేయబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

## 8 ఏండ్ల తరువాత ప్రేక్షకుల ముందుకు ఉపేంద్ర

కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం. దాదాపు 8 ఏండ్ల గ్యాప్ తర్వాత ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు ఉపేంద్ర. మనోహరన్- శ్రీకాంత్ కేపి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాలో ఉపేంద్రకు జోడీగా రీష్మా నానయ్య నటిస్తుంది. కాంతర ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చుతున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి వార్నర్ పేరిటా టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తుంటే.. అనే ఫిక్షనల్ వరల్డ్‌లో ఈ సినిమా స్టోరీ ఉండనున్నట్లు తెలుస్తుంది. గ్లోబల్ వార్మింగ్, ఏఐ, కరోనా, ఆర్థిక ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, యుద్ధాలతో ముగిసిన అనంతరం 2040లో భూమి ఎలా ఉండబోతుంది.. ప్రజలు ఎలా జీవిస్తున్నారు. భూమిని కాపిటలిస్ట్‌లు లాక్కోని ఎలా నాశనం చేశారు అనేది ఈ సినిమాలో చూపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ వరల్డ్‌లో ఉపేంద్ర పవర్‌ఫుల్ రోల్‌గా కనిపించబోతున్నాడు. మరోవైపు ఈ సినిమాను డిసెంబర్ 20 న తెలుగుతో పాటు, కన్నడ, మలయాళం, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.







## సిల్క్‌స్మిత జీవితం ఆధారంగా..

సినిమా అంటే ఇష్టపడే ప్రతీ ఒక్కరికి పెద్దగా పరిచయం అక్కర్లేని పేరు సిల్క్ స్మిత. 80లలో అగ్రహీరోలతో కలిసి నటించి తన హాట్ హాట్ అందాలతో ఇండస్ట్రీని ఓ ఊపు ఊపింది. కైపెక్కించే కళ్లతో మత్తెక్కించే అందంతో కుర్రకారు గుండెల్ని పిండేసింది. సిల్క్ స్మిత ఉందంటే చాలు ఆ సినిమాకు బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురవాల్సిందే. అయితే సిల్క్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని పాన్ ఇండియా స్థాయిలో మరో బయోపిక్ వస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే బాలీవుడ్‌లో ది డర్టీ పిక్చర్ అంటూ సినిమా రాగా బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పుడు సౌత్ నుంచి సిల్క్ లైఫ్ స్టోరీపై మరో సినిమా రాబోతుంది. సిల్క్ స్మితా ది క్వీన్ ఆఫ్ ది సౌత్ అంటూ ఈ సినిమా రాబోతుండగా.. చంద్రికా రవి సిల్క్ పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రంతో జయరామ్ అనే కొత్త దర్శకుడు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. కాగా నేడు సిల్క్ స్మిత జయంతి. ఈ సందర్భంగా మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ చూస్తుంటే.. 80లలో సిల్క్ స్మిత తన నటనతో ఎంత పాపులర్ అయ్యిందో చూడవచ్చు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ కూడా స్కిల్ స్మిత గురించి అడిగి తెలుసుకుంది అంటే ఎంత ఇంపాక్ట్ చూపించిందో చెప్పనవసరం లేదు. వచ్చే ఏడాది ఈ సినిమా తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందో భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

## ఆ డైరెక్టర్‌తో చిరంజీవి మెగా ప్రాజెక్టు



ఒక్క సినిమా డైరెక్ట్ చేసిన వశిష్టకు, తన సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ ఇచ్చేశారు చిరంజీవి. ఆ సినిమానే 'విశ్వంభర'. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇదిలావుంటే.. 'విశ్వంభర' తర్వాత మరో కుర్ర డైరెక్టర్‌తో సినిమా చేయనున్నారట చిరంజీవి. తనెవరో కాదు, 'దసరా'తో నానికి భారీ విజయాన్ని ఇచ్చిన శ్రీకాంత్ ఓదెల. ప్రస్తుతం నానితోనే 'ప్యారడైజ్' అనే సినిమా చేస్తూ బిజీగా ఉన్నారు శ్రీకాంత్. ఈ సినిమా తర్వాత మెగా మూవీకి ఆయన రెడీ అవుతారనేది లేటెస్ట్ న్యూస్.



## భక్తకన్నప్పలో మోహన్‌బాబు మనమరాళ్లు ఫస్ట్ లుక్ రిలీజ్

మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ. 100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ మ-ుఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విష్ణుతో పాటు, మోహన్ బాబు, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, ముఖేష్ రిషి తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా మంచు ఫ్యామిలీ నుంచి మరో ఇద్దరిని పరిచయం చేసింది. ఈ సినిమాలో ఇప్పటికే మంచు విష్ణు కొడుకు నటిస్తుండగా.. తాజాగా మంచు విష్ణు ఇద్దరు కూతుళ్లు అయిన అరియానా, వివియానా కన్నప్ప సినిమాలో నటిస్తున్నట్లు ప్రకటించారు. సోమవారం అరియానా, వివియానా పుట్టినరోజు సందర్భంగా.. ఈ విషయాన్ని మోహన్ బాబు తెలుపుతూ.. కన్నప్ప సినిమాతో నా మనవరాల్లు అరియానా, వివియానా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నందుకు ఆనందిస్తున్నాను. నటనపై వాళ్లకు ఉన్న అభిరుచి చూసి నాకెంతో గర్వంగా ఉంది. పరిశ్రమలో వారికి గుర్తింపురావాలని ఎంతో మందిలో స్ఫూర్తి నింపాలని కోరుకుంటున్నా అని మోహన్ బాబు రాసుకోచ్చారు.